

అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

1

బుధవారం 01 మార్చి 2023

వేసవిలో నీటి ఎదుటి రాకుండా చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-చివ్వెంల

రానున్న వేసవికాలంలో గ్రామాల్లో నీటిఎద్దడి రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ ధరావత్ కుమారిబాబునాయక్ అన్నారు.మంగళవారం మండలకేంద్రంలోని ఎంపీపీ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మిషన్ భగీరథ తాగునీటి అంశంపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రానున్నవేసవిలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి ఆదేశాలప్రకారం ఏ గ్రామంలో కూడా నీటి ఎద్దడి తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వివిధ గ్రామాలలో మంచినీటి అంశంలో గుర్తించిన సమస్యలు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు నమోదు చేసుకొని వాటిని త్వరలో పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ పాపారావు,ఎంపీడీఓ లక్ష్మీ, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ పాండునాయక్, ఎంపీఓ గోపి,ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ మౌనిక, గ్రిడ్ ఏఈఈ నవీన్, సర్పంచులు బోయిళ్ల కృష్ణ, కలకొండ కరుణ, బానోతు బికారు, ధరావత్ రాజు, పంచాయతీ కార్యదర్శులుపాల్గొన్నారు.

ఆత్మ రక్షణకు కరాటే అవసరం

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

మనిషి ఆత్మ రక్షణ కోసం కరాటా ఎంతో అవసరమని కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డిలు అన్నారు.ఈనెల 26వ తేదీన నల్గొండ జిల్లా నకిరేకల్ పట్టణంలో జరిగిన ఎయిత్ తెలంగాణ షోటో ఖాన్ కరాటే టోర్నమెంట్ పోటీల్లో కొండమల్లేపల్లి పట్ట ణానికి చెందినటువంటి సంస్కృతి, రెయిన్బో, నాగా ర్జున గ్రామీణ కాన్సెప్ట్ పాఠ శాలకు చెందిన12 మంది విద్యార్థులు ఈ కరాటే పోటీ ల్లో పాల్గొని ప్రతిభ కన బరిచారు.ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యా ర్థులకు మంగళవారం ఎంపీపీ కార్యాలయంలో విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో పిల్లలకు చదువుతోపాటు కరాటే శిక్షణ తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ఆర్.జగన్‌నాయక్, ఉపసర్పంచ్ మంగ్యానాయక్, కరాటే మాస్టర్ సురేష్, విద్యార్థులు, తదితరున్నారు.

కల్యాణం.. వైభోగం





- నేత్రపర్వంగా లక్ష్మీ నరసింహుని కల్యాణ వేడుక
- ప్రభుత్వం తరుపున మంత్రులు పట్టు వస్త్రాలు అందజేత
- కల్యాణానికి హాజరైన సీఎం సతీమణి

నవతెలంగాణ -యాదగిరిగుట్ట



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా మంగళవారం నిర్వహించారు.బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు ఉదయం ఆలయంలో పంచరాత్ర ఆగమశాస్త్ర రీతిలో నిత్యకైంకర్యాలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని శ్రీరామ అలంకారంతో హనుమంత వాహనంపై అలంకరించి మాడవీధుల్లో ఊరేగించారు. భగవానుడు దుష్టశిక్షణ, శిష్ట పరిరక్షణ అర్థం అవతరించిన అవతారాల్లో మహోన్నతమైంది శ్రీరామవతారమని అర్చకులు తెలిపారు. సాయంత్రం అత్యంత ప్రాధాన్యత కలిగిన తిరు కల్యాణంలో భాగంగా లక్ష్మీనరసింహస్వామిని గజవాహనంపై మాడవీధుల్లో ఊరేగించారు. అనంతరం దేవస్థాన ఆలయ ప్రాంగణంలో అత్యంత వైభవంగా భక్తుల ఆనంద కోలహాల మధ్య వేద పండితుల వైదిక మంత్ర ప్రార్థన లతో మంగళ వాయిద్యాలతో కల్యాణ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. కల్యాణ ఉత్సవంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నుండి మంత్రులు అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి , గుంటకండ్ల జగదీశ్ రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించారు. కల్యాణ వేడుకకు ముఖ్యమంత్రి హజరు కావల్సి ఉండగా ఆయన బార్య శోభ కల్యాణంలో పాల్గొన్నారు.తిరుమల తిరుపతి దేవస్థానం నుండి కూడా స్వామి అమ్మవార్లకు టీటీడీ దేవస్థానం అర్చకులు ఈఓ గీతారెడ్డికి పట్టు వస్త్రాలు అందజేశారు.ఈ వేడుకల లో ఎమ్మెల్యే గొంగిడి సునిత మహెందర్ రెడ్డి కలెక్టర్ పమేలా సత్పతి,జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి మాజి మంత్రి సునిత రెడ్డి,స్థానిక నాయకులు ప్రజాపాల్గొన్నారు

కొనసాగుతున్న ధార్మిక సభలు

ఉత్సవాల లో భాగంగా ఈ నెల 2 వరకు కొనసాగుతున్న ధార్మిక సాహిత్య సంగీత మహాసభలో భాగంగా మంగళవారం ఉదయం వైష్ణవ సమైక్య వారితో ప్రభాత బేరి నిర్వహించారు. పాండురంగ స్వామి భజన మండలి భూదాన్ పోచంపల్లి,గాయత్రి మహిళా భజన మండలి గుట్ట వారితో భజన కార్యక్రమం చేపట్టారు .అనంతరం ఆస్థాన విధ్వాంసులతో వైదిక ప్రార్థన నిర్వహించి మైలవరపు శ్రీనివాసరావుతో నృసింహ తత్వంపై ఉపన్యాసం చేపట్టారు.రాత్రి చేబ్రోలు నారాయణ దాసు భగవతార్ తో భీష్మ ప్రతిజ్ఞ అనే హరికథ గానం నిర్వహించారు. సాయంత్రం లలిత ఫైనాన్స్ వారితో కూచిపూడి నృత్యం జయప్రద రామమూర్తి గారితో వేణుగాన క చేరి చేపట్టారు.

ఉచిత వైద్య శిబిరం

ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు కూడా స్థానిక పిహెచ్‌సి డాక్టర్లు వంశీకృష్ణ హరీష్ నేతృత్యంలో కొండపైన బస్టాండ్ వద్ద కొండ కింద కళ్యాణకట్ట వద్ద ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. .శ్రీకర హాస్పిటల్స్ పీర్జాదిగూడ సాయి సంజీవని హాస్పిటల్ వారు కూడా భక్తులకు వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు.

సంపన్నుల ప్రయోజనం కోసమే కేంద్ర బడ్జెట్

- బడ్జెట్ ప్రతుల దహనం

నవతెలంగాణ -చిట్యాలటౌన్



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌సంపన్నుల ప్రయోజనాల కోసమే ఉన్నదని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండ శ్రీ శైలం, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ విమర్శించారు. చిట్యాలలో మంగళవారం సీపీఐ(ఎం), రైతు సంఘం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడా పారిశ్రామిక వేత్తలకు అనుకూలంగా, పేద, మధ్యతరగతి ప్రజలపై మెయలేని బారాలు మెపారని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త బడ్జెట్ లో కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను పొందుపరిచారని అన్నారు. అధానీ, అంబానీ వంటి గుజరాత్ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మోడీ విధానాలు ఉన్నాయని, ప్ర జా వ్యతిరేక బడ్జెట్ వల్లనే దేశ వ్యాప్తంగా సిపిఎం, రైతు సంఘాల ఆధ్వర్యంలో బడ్జెట్ పత్రాలను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులుఅవిశెట్టి శంకరయ్య,జిట్ట సరోజ, రూరల్ మండల కార్యదర్శి అరూరి శీను, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహ, ఆ పార్టీ మండల నాయకులు నారబోయ్న శ్రీనివాసులు, రైతు సంఘం నాయకులు లడే రాములు, గుడిసె లక్ష్మి నారాయణ, కందుల అనిత, నాగమ్మ,కోనేటి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

పట్టణ అభివృద్ధిలో ప్రజాప్రతినిధులు భాగస్వాములు కావాలి

- నాటికీ ఇప్పటికీ సూర్యాపేట ఎంతో అభివృద్ధి చెందింది
- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



పట్టణ ప్రజాప్రతినిధులు పట్టణ అభివృద్ధిలో భాగస్వాములై పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలని రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గుంటకండ్లజగదీశ్‌రెడ్డి అన్నారు.మంగళవారం స్థానిక రవి కన్వెన్షన్‌హాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాండ్ల అన్నపూర్ణ అధ్యక్షతన నిర్వహించిన మున్సిపల్ బడ్జెట్ సమావేశంలో ఆయన మాట్లాడారు.సూర్యాపేట మున్సిపాలిటీ సొంతంగా నిధులు సమకూర్చుకొని అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందుకుసాగాలన్నారు.ప్రతి అభివృద్ధి పనికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఆధారపడకుండా సొంతంగా నిధులు సమకూర్చుకొని అభివృద్ధి పనులు నిర్వహించుకోవాలని సూచించారు.మున్సిపాలిటీకి రావాల్సిన పన్నుల విషయంలో ప్రజాప్రతినిధులు అధికారులకు సహకరించి పూర్తిస్థాయిలో పన్నులు వసూలు అయ్యేలా చూడాలన్నారు.మున్సిపల్ అధికారులు పన్నుల వసూళ్లకు పోయిన సమయంలో ప్రజాప్రతినిధులు ఎలాంటి ఫోన్లు చేయకుండా అవసరమైతే ఇంటి యజమానులతో పన్నులు కట్టించే ప్రయత్నం చేయాలన్నారు.పదేండ్ల కిందటికీ ఇప్పటికీ సూర్యాపేట పట్టణం ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు పట్టణంలో రెండు మినీ ట్యాంక్ బండ్లు, మెడికల్ కళాశాల, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ రాష్ట్రానికే తలమానికంగా సూర్యాపేట మారిందన్నారు.

142కోట్లా 2లక్షలా 25వేల రూపాయల బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోదం...

సూర్యాపేట మున్సిపాలిటీకి సంబంధించి 2022 - 23 సంవత్సర సవరణ అంచనా, 2023 -24 ఆర్థిక సంవత్సరానికి 142 కోట్లా 2 లక్షలా 25వేల రూపాయల బడ్జెట్‌ను మున్సిపల్ కౌన్సిల్ ఎదుట ప్రవేశపెట్టగా కౌన్సిల్ ఆమోదం తెలిపింది.మున్సిపల్ సాధారణ నిధుల కింద 39 కోట్ల 32 లక్షలు, గ్రాండ్ల రూపంలో రూ.98.20కోట్లు రావొచ్చని అంచనా వేయడం జరిగింది.ఇందులో వివిధ పన్నుల రూపంలో రూ.19.24కోట్లు, ఇతర పన్నులు అద్దెల ద్వారా 20 కోట్లా 8 లక్షలా25వేల రూపాయలు రుణాల ద్వారా 3కోట్లా 90 లక్షల రూపాయలు, నాన్‌ప్లాన్ నిధుల కింద రూ.19 కోట్లు, ప్లాన్ నిధుల ద్వారా రూ.14.30కోట్లు, ఇతర నిధులు రూ.65.50 కోట్లు మొత్తం 142 కోట్లా 2 లక్షలా 25వేల రూపాయలు రానున్నట్లు అంచనా వేశారు.ఈ బడ్జెట్ కింద సిబ్బంది వేతనాలకు 14 కోట్ల 50 లక్షలు, పట్టణంలో పారిశుధ్య నిర్వహణకు 4కోట్ల 66 లక్షలు, విద్యుత్ ఛార్జీల కింద 3కోట్ల 13 లక్షలు, రుణాల చెల్లింపుకు రెండు కోట్ల రూపాయలు, మున్సిపల్ గ్రీన్ బడ్జెట్ కింద 3కోట్ల 93 లక్షల ఇరవై మూడు వేల రూపాయలు, ఇంజనీరింగ్ విభాగం నిర్వహణకు రూ.4.26 కోట్లు, సాధారణ పరిపాలన వ్యయం కింద 168 లక్షలా 50 వేలరూపాయలు, పట్టణ ప్రణాళిక విభాగం కోసం రూ.36 లక్షలు, చార్జెడ్ మొత్తం వ్యయం కింద 35 కోట్లా 2 లక్షలా 73వేల రూపాయలు చూపించారు.గతంలో మున్సిపల్ బ్యాలెన్స్ నిధులు రూ.1.60 కోట్లు, ప్రజల సౌకర్యాలకు రూ.77 లక్షలు, అభివృద్ధి పనుల కింద రెండు కోట్లా42 లక్షలా 52వేల రూపాయలు మొత్తం నాలుగు కోట్లా 79 లక్షలా 52వే రూపాయలు అభివృద్ధి వ్యయం కింద చూపించారు. 2023 - 24 ఖర్చు కింద మొత్తం రూ.39.32 కోట్లు, ప్రాధాన్య పరిపాలన నిర్వహణలో భాగంగా, గ్రాండ్ల రూపంలో వచ్చే అంచనా నిధులు కింద రూ.98.80 కోట్లను వివిధ అభివృద్ధి పనులు చేపట్టేందుకు అంచనా వేశారు.ఇట్టి బడ్జెట్‌ను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది.అనంతరం జరిగిన కౌన్సిల్ సాధారణ సమావేశంలో మిగిలిన ఎజెండా అంశాలను కూడా ఆమోదించారు.ఈ సమావేశంలో కలెక్టర్ ఎస్.వెంకట్రావ్,అడిషినల్ కలెక్టర్ హేమంత్ కేశవ్‌పాటిల్, మున్సిపల్ కమిషనర్ పి.రామానుజులరెడ్డి,వైస్‌చైర్‌పర్సన్ పుట్టా కిశోర్, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

మట్టిని అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవు

- కొంతమంది కావాలనే బదనాం చేస్తున్నారు
- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్

మట్టిని అధిక ధరలకు పట్టణ ప్రజలకు అమ్మితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ట్రాక్టర్ ట్రక్కు మట్టిదర 700 రూపాయల కన్నా ఎక్కువ అమ్మితే పట్టణ ప్రజలు ఎవరైనా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయవచ్చని, లేదా నా దృష్టికి తీసుకువచ్చినా చట్టప్రకారం చర్యలు తీసుకుంటానని తెలియజేశారు.అంతేకాకుండా వెంచర్లకు మట్టి విక్రయాలు జరిపితే మైనింగ్ పర్మిషన్ తప్పనిసరిగా ఉండాలన్నారు. నా పేరు వాడుకుని అనేకమంది మట్టి దందా సాగిస్తున్నారని, అటువంటి వారిపై చట్ట ప్రకారం కచ్చితంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.నూతనంగా ఇండ్లు నిర్మించుకునే వారు మట్టి కోసం ఇబ్బందులు పడుతున్నారన్నారు. కొంతమంది అక్రమంగా మట్టి దందా నిర్వహిస్తూ నా పేరును నన్ను బదనాం చేస్తున్నారని తెలిపారు.తనపై వచ్చిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నానని స్పష్టం చేశారు.



విద్యార్థులు ప్రయోగాలు చేసే దిశగా ఎదగాలి

- రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శి స్మిత సబర్వాల్

నవతెలంగాణ- భువనగిరిరూరల్

విద్యార్థులు ప్రయోగాలు చేసే దిశగా ఎదగాలని, కొత్త ఆవిష్కరణలు రూపొందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శి స్మితా సబర్వాల్ విద్యార్థులకు ఉద్బోధించారు. మంగళవారం నాడు ఆమె శాసన మండలి సభ్యులు ఎలిమినేటి కృష్ణారెడ్డి తో కలిసి భువనగిరి మండలం అనంతారం గ్రామం జిల్లా పరిషత్ హైస్కూల్లో సిఎస్ఆర్ (కార్పొరేట్ సోసియో రెస్పాన్సిబిలిటీ) క్రింద తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటిగా ఏర్పాటు చేసిన స్టెమ్ ల్యాబ్ ను ప్రారంభించారు. ల్యాబ్ లోని పరికరాలను, విద్యార్థుల నూతన ఆవిష్కరణలను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యదర్శి విద్యార్థులతో మాట్లాడుతూ, జాతీయ సైన్స్ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు మంచిగా చదవాలని, సైన్స్ లో ప్రయోగాలు, నూతన ఆవిష్కరణలు రూపొందించే దిశగా ఎదగాలని, ల్యాబ్ లో మంచి మంచి పరికరాలు ఉన్నాయని, ఇలాంటి మంచి అవకాశాలను విద్యార్థులు వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు దీపక్ తివారీ, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి భూపాల్ రెడ్డి, ఎంపిపి నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, జడ్పిటిసి సుబ్బురు బీరు మల్లయ్య, జిల్లా విద్యా శాఖ అధికారి నారాయణరెడ్డి, మండల విద్యా శాఖ అధికారి నాగవర్ధన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ మల్లిఖార్జున్, ఎంపిటిసి వెంకటేశం, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ మాధవి, జిల్లా సైన్స్ అధికారి భరణి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ, సైన్స్ ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, ఇన్ఫినిటీ విద్యా ఫౌండేషన్ ప్రతినిధి కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు.

మెడికో డాక్టర్ ప్రీతి మృతి అత్యంత బాధాకరం

- ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పాలడుగు ప్రభావతి

నవతెలంగాణ -నల్గొండ

మెడికో డాక్టర్ ప్రీతి సీనియర్ వేధింపులు తట్టుకోలేక వరంగల్ ఎంజీఎంలో ఆత్మహత్యకు ప్రయత్నించి నిమ్స్‌లో చికిత్స తీసుకుంటూ మృతిచెందడం అత్యంత బాధాకరం.ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని, ప్రీతి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని, విద్యా సంస్థల్లో ర్యాగింగ్ నిరోధానికి పర్యవేక్షణ కమిటీలు, కౌన్సిలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని పాలడుగు ప్రభావతి ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రాత్రి జిల్లా కేంద్రంలో ఐద్వా ఆధ్వర్యంలో నల్లగొండ భాస్కర్ టాకీస్ సెంటర్ వరకు కొవ్వొత్తుల తో ర్యాలీ, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రభావతీ మాట్లాడుతూ డాక్టర్ ప్రీతి మృతిపట్ల సంతాపం, వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేస్తుందన్నారు. ఇటీవలికాలంలో ర్యాగింగ్, సీనియర్ల వేధింపులు, పని ఒత్తిడి తదితర కారణాల వల్ల విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడితో ఆత్మహత్యలు చేసుకుంటున్న ఘటనలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని విమర్శించారు. ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థిని తోటి విద్యార్థులు ఆమె ఫోటోలు సోషల్‌మీడియాలో పోస్టు చేయడంతో తీవ్రమైన మానసిక ఒత్తిడికి లోనై ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆందోళన కలిగిస్తుందన్నారు. ప్రతి విద్యాసంస్థల్లో ర్యాగింగ్ నిరోధక కమిటీలు వేయాలని 1997లో ర్యాగింగ్ నిరోధక చట్టం ,2009లో సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్ ఉన్నప్పటికీ ఈ కృషి జరగడం లేదన్నారు. విద్యాసంస్థల్లో ర్యాగింగ్‌ను నిరోధించేందుకు యూజీసీ, ర్యాగింగ్ మార్గదర్శకాలు పాటించాలని, యాంటీ ర్యాగింగ్ స్క్వాడ్స్‌ను ఏర్పాటు చేసి ఆయా నంబర్లను బ్యానర్లు, పోస్టర్లు, కరపత్రాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా పట్టణ కార్యదర్శి భూతం అరుణ కుమారి, కమిటీ సభ్యురాలు నుస్రత్, ఉన్నిస్సా, విజయ, కళమ్మ, శ్రావణి లక్ష్మి ,మమత,భవాని,భారతి, పార్వతి తదితరులు పాల్గొన్నారు.



సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి

నవతెలంగాణ-డిండి

మండలకేంద్రంలో బంజారా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం శ్రీశ్రీశ్రీ సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి నిర్వహించారు.ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యులు, అఖిల భారత ఆదివాసి జాతీయ కాంగ్రెస్ కోఆర్డినేటర్ నేనావత్ కిషన్‌నాయక్, అనంతరం కిషన్‌నాయక్ సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.బంజారా జాతి ప్రత్యేకతను ఈ భారతావానికి చాటి చెప్పాలని కోరారు.సేవాలాల్ మహారాజ్ గుడి నిర్మాణానికి తనవంతుగా రూ.6 లక్షలు ఇస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బంజారాగాంధీ రవీందర్‌నాయక్, టీపీసీసీ సభ్యులు డాక్టర్ రవి నాయక్, కళ్యాణ్‌నాయక్, లాల్‌నాయక్, పాపానాయక్, భీముడునాయక్, బిక్కునాయక్, శ్రీధర్‌నాయక్, నాగరాజునాయక్, మూడావత్ రవినాయక్, మాణిక్కి, తదితరులు పాల్గొన్నారు.



16,17,18తేదీల్లో ఓపెన్ ప్లాట్లకు నాల్గవ విడత భౌతిక వేలం

- రాజీవ్ స్వగృహ శ్రీ వల్లి టౌన్ షిప్‌లో రోడ్లు,విద్యుత్,డ్రైనేజీ సౌకర్యం సదుపాయాలు కల్పన
- 10 న రెండవ ప్రీ బిడ్ సమావేశం
- కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

నార్కట్ పల్లి మండలం ఎల్లారెడ్డి గూడ గ్రామం లో ఎం.జి.యూనివర్సిటీ ఎదురుగా హైవే వెంబడి ఉన్నరాజీవ్ స్వగృహ శ్రీవల్లి టౌన్షిప్ లో ఓపెన్ ప్లాట్లు, పాక్షిక నిర్మాణ గృహాలకు మార్చి 16,17,18 తేదీ లలో 4వ విడత భౌతిక వేలం నిర్వహించనున్నట్లు కలెక్టర్ వినయ్ కృష్ణా రెడ్డి తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఉదయాదిత్య భవన్ లో నాల్గవ విడత వేలం కు సంబంధించి మొదటి ప్రి బిడ్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెండవ ప్రీ బిడ్ సమావేశం ఈ నెల 10 న నిర్వహించ నున్నట్లు తెలిపారు. మూడు విడతలుగా నిర్వహించిన వేలంలో ఔత్సాహిక ప్రజలు,ఉద్యోగుల నుండి మంచి స్పందన వచ్చిందని, పెద్ద సంఖ్యలో ఓపెన్ ప్లాట్ లు,పాక్షిక నిర్మాణ గృహాలు కొనుగోలు చేశారని ఆయన వెల్లడించారు.శ్రీ వల్లి టౌన్ షిప్ లో విద్యుత్ సౌకర్యం,రోడ్లు,డ్రైనేజీ వసతులు కల్పించనున్నట్లు,ఇప్పటికే ప్రభుత్వం 2 కోట్ల 70 లక్షలు మంజూరు చేసిందని, పనులు మొదలైనట్లు కలెక్టర్ వెల్లడించారు.నాల్గవ విడత నిర్వహించనున్న వేలంలో 253 పాక్షిక గృహాలను, 133 ఓపెన్ ప్లాట్లను భౌతిక వేలం ద్వారా విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఓపెన్ ప్లాట్లకు గజం 6000లు, పాక్షిక గృహాలకు నిర్మాణ దశను బట్టి 6000ల నుండి 10,500 రూ.ల వరకు కనిష్ట ధరను నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. ఓపెన్ ప్లాట్సు, పాక్షిక గృహాలకు బ్యాంకు లోన్ సౌకర్యం ఉద్యోగులతో పాటు ఇతరులకు కూడా ఉన్నందున ఔత్సాహికులు అధిక సంఖ్యలో వేలంలో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గతం లో వేలంలో పాల్గొని ప్లాట్లు దక్కించుకున్న వారు చెల్లింపులు పూర్తి చేసి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసుకోవాలని కోరారు.పూర్తి వివరాలకు,టౌన్ సందర్శనకు రాజీవ్ స్వగృహ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ సెల్ నంబర్ 9154339209 సంప్రదించ వచ్చని తెలిపారు.సమావేశంలో అదనపు కలెక్టర్లు కుషబ్బు గుప్తా,భాస్కర్ రావు లు గృహ నిర్మాణ పి.డి. రాజ్ కుమార్,జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఏకో సెన్సిటివ్ జోన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు

అమ్రా బాద్ టైగర్ రిజర్వ్ నాగార్జున సాగర్ వన్య ప్రాణి డివిజన్ చుట్టూ ఏకో సెన్సిటివ్ జోన్ ఏర్పాటు కు నోటిఫై చేసేందుకు ప్రతి పాదనలు కేంద్ర వన్య ప్రాణుల సంరక్షణ బోర్డ్ కు పంపించ నున్నట్లు జిల్లా కలెక్టర్ టి.వినయ్ క్రిష్ణా రెడ్డి తెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో కలెక్టర్ అధ్యక్షతన అటవీ శాఖ,వివిధ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన కమిటీ సమావేశంలో ఎకో సెన్సిటివ్ జోన్ ప్రతి పాధనల పై చర్చించి మాట్లాడారు. అనంతరండిఎఫ్ఓ రాంబాబు మాట్లాడుతూజాతీయ వన్య ప్రాణుల బోర్డ్ 21 జనవరి 2002 న నిర్వహించిన సమావేశం లో వన్య ప్రాణుల సంరక్షణ వ్యూహం 2002 రూపొందించినట్లు పర్యావరణ పరిరక్షణ చట్టం1986 సెక్షన్ 3(V), పర్యావరణ రక్షణ నిబంధనలు రూల్ 5 ననుసరించి జాతీయ పార్క్ లు,వన్య ప్రాణుల అభయారణ్యం ల పరిధి లో 10 కి.మీ పరిధిలో వచ్చే భూ భాగం ఏకో సెన్సిటివ్ జోన్ గా నోటిఫై చేయాలని పేర్కొన్నట్లు తెలిపారు.ఏకో సెన్సిటివ్ జోన్ లో మానవ నివా సిత పట్టణం లు,అభివృద్ధి పనులు చేపట్ట వలసి వున్నందున రాష్ట్రాల అభ్యర్థన మేరకు జాతీయ వన్య ప్రాణుల బోర్డ్ 27 మే2005 న ఎకో సెన్సిటివ్ జోన్ ఏర్పాటు,ప్రత్యేక కార్యకలాపాలు నియంత్రణకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.కేంద్ర పర్యావరణ,అటవీ శాఖ జాతీయ పార్క్ లు,వన్య ప్రాణుల అభయారణ్యం చుట్టూ ఎకో సెన్సిటివ్ జోన్ ఏర్పాటుకు 9 ఫిబ్రవరీ 2011 మార్గదర్శకాలు జారీ చేసినట్లు తెలిపారు.పై ఆదేశాలు కనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం 13 మార్చి 2012 న జిల్లా కలెక్టర్ ల అధ్యక్షతన జాతీయ పార్క్ లు,అభయారణ్యం లు చుట్టూ వన్య ప్రాణుల రక్షణ,అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహణకు అంచనా వేసి ఎంత మేర ఎకో సెన్సిటివ్ జోన్ ఏర్పాటు చేయాలి అన్న అంశం పై ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.2012 లో ఆగస్ట్ లో నాగార్జున సాగర్ డివిజనల్ అటవీ అధికారి కలెక్టర్ ఆధ్వర్యం లో అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ చుట్టు 1 కి.మీ పరిధి వరకు ఏకో సెన్సిటివ్ జోన్ ఏర్పాటు కు ప్రతి పాదనలు రూపొందించినట్లు తెలిపారు. నాగార్జున సాగర్ వైల్డ్ లైఫ్ డివిజన్ కింద 1 కి.మీ పరిధి లో 36 గ్రామాలు వస్తాయని తెలిపారు. ఈ పరిధి లో ఏ కార్యకలాపాలు చేయవచ్చు,నిషేధం,నియంత్రణ పై కమిటీ చర్చించి 1 కి.మీ పరిధి లో ఏకో సెన్సిటివ్ జోన్ ఏర్పాటు కు ఆమోదం తెలిపినట్లు తెలిపారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ భాస్కరరావు, పరిశ్రమల శాఖ జియం.కోటేశ్వర రావు,వ్యవసాయ శాఖ జెడి.సుచరిత,గనుల శాఖ ఏడి. వెంకటేశ్వర్ రావు,ఎస్సి.కార్పొరేషన్ ఈడి.శ్రీనివాస్, డివిజన్ పంచాయతీ అధికారి లక్ష్మి నారాయణ,జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రాజ్ కుమార్ పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ

నవతెలంగాణ -రాజాపేట

రెండు దశాబ్దాలుగా బీసీ ఉద్యమంలో మమేకమై సామాజిక న్యాయం కోసం పోరాడుతున్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ కూతురు 'ఉద్యమ'మొదటి సంవత్సరం పుట్టినరోజును పురస్కరించుకొని రాజపేట మండల కేంద్రంలో ప్రైవేటు హాస్పిటల్ లో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్షాల, ప్రజా సంఘాల నాయకులు చిగుళ్ల లింగం, జూకంటి జానకి రాములు, పుప్పాల యాదయ్య, హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దివిస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ -చిట్యాల

చిట్యాల మండలం ఏపూరు గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ మరియు మండల ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు మంగళవారం దివిస్ లేబరేటరీస్ లిమిటెడ్ వారు ఉచిత హెల్త్ చెకప్ క్యాంపు డాక్టర్ శశిధర్ , వైద్య బృందం వారిచే నిర్వహించారు. విద్యార్థులకు అవసరమైన వారికి ఉచిత మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు దివిస్ సి ఎస్ ఆర్ ఇన్చార్జ్ వెంకటరాజు, వెంకటేశ్వర్లు వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.



సుదర్శన హోమం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మండల పరిధిలోని గోపు లాయపల్లిలోగల శ్రీ వారిజల వేణుగోపాల స్వామి దేవస్థానం లో మంగళవారం శ్రీ రుక్మిణీ సత్యభామ సమేతవారి సుదర్శన హెూమము నిర్వహించారు ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ కోమటి రెడ్డి మోహన్ రెడ్డి రాజేశ్వరి దేవి కార్యనిర్వహణాధికారి ,అంబటి నాగి రెడ్డి దంపతులు కాశీ ,మధుమ వెంకటరావ,ఇందిర ,దేవేందర్, సుజాత సుబ్బారావు ,శాంతి భవాని,శ్రీనివాసరావ, భారతి,వీర శేఖర్,రత్నకుమారి నరేందర్ రావు, లోకవతి వేణు గోపాల్ , హరి ప్రియ వర్ధిని, ఆలయ అర్చకులుప్రతపురం మత్సగిరి పాల్గొన్నారు.



ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-కొండమల్లేపల్లి


పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1996-97 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు మంగళవారం పూర్వవిద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకున్నారు. విద్యార్థులు తమ పాత జ్ఞాపకాలను ఉపాధ్యాయులతో గుర్తుచేసుకొని ఒకరికొకరు పలకరించు కున్నారు.అనంతరం తమ ఉపాధ్యాయులకు పూలదండ వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సయ్యద్ నూరుద్దీన్, మైనం వెంకటరెడ్డి, ఓంకారం, రఘువీర్ రెడ్డి, సత్తయ్య ,విద్యార్థులు బి వెంకటరమణ, రేణుకా రెడ్డి, బొడ్డుపల్లి ధనమ్మ, కే నరసింహ ,కే అంజయ్య ,భాస్కర్, హను మంతు, వెంకటమ్మ, సునీత, విద్యార్థులు పాల్గొన్నారు.



నాంపల్లి ప్రెస్‌క్లబ్-2023 నూతన డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-నాంపల్లి

రాష్ట్ర పౌర సంబంధాల సమాచార కార్యాలయం హైదరాబాద్‌లో నల్లగొండ జిల్లా నాంపల్లి మండల ప్రెస్ క్లబ్ 2023 నూతన డైరీని మీడియా అకాడమీ చైర్మెన్ అల్లం నారాయణ మంగళవారం ఆవిష్కరించారు.డైరీ ఆవిష్కరణ సందర్భంగా నాంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గాలెంక గురుపాదం మండలంలోని పాత్రికేయులకు కలిసి మీడియా అకాడమీ చైర్మెన్ అల్లం నారాయణ, విశిష్ట అతిథి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కుంభం కృష్ణారెడ్డిలకు పూలబొకేలు అందజేసి, శాలువాలు కప్పి సత్కరించారు.ఈ సందర్భంగా అల్లం నారాయణ మాట్లాడుతూ మారుమూల మండలంలో జర్నలిస్టులు డైరీ ప్రచురించి తన చేతుల మీదుగా ఆవిష్కరింప చేయడం ఎంతో ఆనందదాయకమన్నారు.నాంపల్లిలో పనిచేస్తున్న జర్నలిస్టులకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి అన్ని విధాలా సహకరించడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో టీయూ డబ్ల్యూజే- 143 మండల శాఖ అధ్యక్షుడు తిరుమణి శేఖర్, ప్రధానకార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు, ప్రెస్‌క్లబ్ ఉపాధ్యక్షుడు కోరే మురళి, ప్రధానకార్యదర్శి కోటఅయోధ్య, గాలెంక వినోద్‌కుమార్, టీయూడబ్ల్యూజే ఉపాధ్యక్షులు విజయ్‌కుమార్, కర్నాటి భక్తతుకారం, సహాయకార్యదర్శి ఊరుపక్క వెంకటయ్య, జర్నలిస్టులు మంగి మహేష్, కాటికసైదులు, సైదన్న, పాల్గొన్నారు.



మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-అడవిదేవులపలి

మండలం బాల్నేపల్లి గ్రామానికి చెందిన జక్కుల వెంకటేశ్వర్లు ఇటీవలకాలంలో ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించాడు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ తరపున మంజూరైన రూ.2లక్షల విలువగల చెక్కును అతని భార్య జక్కుల హరితకు ఎమ్మెల్యే భాస్కర్‌రావు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ధనావత్ బాలాజీనాయక్,జెడ్పీటీసీ కుర్ర సేవ్యానాయక్, సర్పంచ్ రమావత్ భీమానాయక్, ఇతర సర్పంచులు రమావత్ బాలునాయక్, అల్గుబెల్లి గోవిందరెడ్డి పాల్గొన్నారు.



వైద్య విద్యార్థిని ప్రీతి మృతికి ఘన నివాళి

నవతెలంగాణ -చిట్యాల టౌన్

వైద్య విద్యార్థి ప్రీతి మృతికి కారణమైన సైఫ్ పై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని బిఎస్పి జిల్లా మహిళా కన్వీనర్ పోకల ఎలిజబెత్, నియోజకవర్గ ఇంచార్జి ప్రియదర్శిని మేడి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వేధింపులు భరించలేక ఆత్మహత్యాయత్నానికి పాల్పడి నిమ్స్ ఆసుపత్రిలో ఐదు రోజులుగా మృత్యువుతో పోరాడిన వరంగల్ పీజీ వైద్యవిద్యార్థిని ధారవత్ ప్రీతి (26) మృతి చెందడం పట్ల చిట్యాల మండల కేంద్రంలో బిఎస్పి మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి విద్యార్థులు, యువకులు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కూడలిలో ప్రీతి చిత్రపటానికి పూలమాల వేసి కొవ్వొత్తులతో నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ర్యాగింగ్, వేధింపులకు బలైన వైద్య విద్యార్థిని ప్రీతి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం మహిళా కన్వీనర్ మర్రి శోభ, మండల అధ్యక్షురాలు చుక్క పూజిత, మండల మేడి రాజు,బి వి ఎఫ్ మండల కన్వీనర్ ఏర్పుల నితిన్ బిఎస్పి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కూలీలు పనులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలి

- వారంలో పురోగతి సాధించాలి లేదంటే చర్యలు
- సోషల్ ఆడిట్ జరిమానాలను వారంలో రికవరీ చేయాలి
- అదనపు కలెక్టర్ ఖుష్బూ గుప్తా

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ పథకం కింద అన్ని గ్రామపంచాయతీల్లోఉపాధిహామీ పనులు గుర్తించి ప్రారంభించాలని, ప్రతి గ్రామపంచాయితీకి 100 మందికి తక్కువ కాకుండా కూలీలు పనికి హాజరయ్యేలా తగు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఖుషబ్బ గుప్తా ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి మండల పరిషత్తు అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, అదనపు ప్రోగ్రాం అధికారులతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వీడియో కాన్ఫెరెన్స్ నిర్వహించి లేబర్ మొబిలైజేషన్, నర్సరీలు, ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్, సోషల్ ఆడిట్ రికవరీస్, తెలంగాణ క్రీడా ప్రాంగణం లు ఏర్పాటు, తెలంగాణకు హరితహారం , బృహత్ పల్లె ప్రకృతి వనాల పనులు, సి.సి.రోడ్ల పురోగతిపై సమీక్ష నిర్వహించినారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూలేబర్ మొబిలైజేషన్ లో తక్కువ ఉన్న మండలాలు వచ్చే వారంలోపు పురోగతి సాధించాలని లేనిచో శాఖాపరమైన చర్యలు గైకోనబడునని ఆమె హెచ్చరించారు.ఇ.జి.యస్. క్షేత్రస్థాయి సిబ్బంది ప్రతి గ్రామపంచాయితీలో లేబర్ మీటింగ్స్ ఏర్పాటు చేసి ఏ పనులు చేయాలి,ఎన్ని గంటలు చేయాలి, ఎన్ని గంటలు పని చేస్తే, ఎంత పని చేస్తే పూర్తి వేతనం 257 రూపాయలు వస్తుంది, ఎన్.ఎం.ఎం.ఎస్ హాజరుపై కూలీలకు అవగాహన కల్పించాలని సూచించారు.మన ఊరు మన బడి ప్రొగ్రాంలో ఇ,జి,యస్. కు సంబంధించిన పనులను త్వరగా పూర్తి చేయాలని అన్నారు.అన్ని గ్రామ పంచాయతీ , ఆవాసాలలో తెలంగాణ క్రీడా ప్రాంగణంలు ఏర్పాటు గ్రౌండింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు. క్షేత్ర సహాయకుల నుండి సోషల్ ఆడిట్ లో విధించిన జరిమానాలను ఈ వారంలోపు రికవరీ చేయాలన్నారు. వేసవి కాలం వస్తున్నందున అన్ని నర్సరీలలో షేడ్ నెట్ అమర్చాలని తెలిపారు. జిల్లాలో అన్ని నర్సరీలో 100 శాతం జర్మినేషన్ వచ్చేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు.నర్సరీలలో మొక్కలు ఏపుగా పెరగటానికి జీవామృతం తయారు చేసి మొక్కలకు పిచికారీ చేయాలని ఆదేశించారు.నర్సరీలు నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్స్ వసూలు చేసి ఆన్ లైన్ లో ఎంట్రీ చేయాలని, వసూలు చేసిన టాక్స్ లైబ్రరీ సెస్ 8 శాతం జమ చేయాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అదనపు పి.డి.శైలజ,తదితరులు పాల్గొన్నారు.

సిటిజన్ ఆఫ్ ఇండియా నేషనల్ అవార్డుకు ఎంపికైన శ్రీనివాస్‌గౌడ్

నవతెలంగాణ-దేవరకొండ



దేవరకొండ మండలం కొమ్మేపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ బెస్ట్ సిటిజన్ ఆఫ్ ఇండియా నేషనల్ అవార్డు -2023 గాను ఎంపిక అయినట్లు జాతీయ అవార్డు కమిటీ ప్రకటించారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో అనేక రకమైన కార్యక్రమాలు చేసి తెలంగాణ సాధించే వరకు ఉద్యమించారు. అనంతరం గౌడ సంఘం నియోజకవర్గ ఇన్‌చార్జిగా, జిల్లా అధ్యక్షులుగా, సమన్వయ కమిటీ జిల్లా చైర్మెన్‌గా పనిచేశారు .గీత కార్మికుల ,వృత్తిదారుల సమస్యలపై డిండి నుంచి మాల్ వరకు పాదయాత్ర చేసి, సమస్యల సాధన కోసం పని చేశారు.ప్రస్తుతం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగుతున్నారు.గతంలో ఇతని సేవలు గుర్తించి అమెరికా లాస్‌ఏంజెల్ త్రోన్ ఆఫ్ గ్రేస్ తీయాలోజికల్ యూనివర్సిటీ వారు డాక్టరేట్,సేవరత్న అవార్డు అందించారు.బహుజన సాహిత్య అకాడమీ ఎస్సీ ,ఎస్టీ, బీసీ, మైనార్టీల సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమీ వారు ప్రతిఏడాది ప్రజాఉద్యమకారులకు, సంఘ సేవకులకు, రచయితలకు,కవులకు,స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డును ఇవ్వనున్నారు.ఈ ఏడాది మార్చి 12వ తేదీన ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో నిర్వహించే బహుజన రైటర్స్ ఆరవ సౌత్ ఇండియా కాన్ఫరెన్స్ సందర్భంగా అవార్డును అందజేయనున్నారు .అవార్డు సెలక్షన్ కమిటీ నేషనల్ చైర్మెన్, బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎం.ఎం.గౌతమ్, రాష్ట్ర కోఆర్డినేటర్ హనుమాన్ల విష్ణు, సెలక్షన్ కమిటీ సభ్యులు బుర్రి వెంకన్నకు చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- వర్షిత హాస్పిటల్ లో ఆరోగ్య సేవలు ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-మిర్యాలగూడ



పేదలకు మెరుగైన వైద్య సేవలందించాలని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు.పట్టణంలోని వర్షిత హాస్పిటల్‌లో ఆరోగ్య సేవలను మంగళవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు.కార్పొరేట్ ఆస్పత్రులు సేవాదృక్పథంతో పేదలకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్య సేవలు అందించాలని కోరారు.ప్రయివేట్ ఆస్పత్రులకు దీటుగా ప్రభుత్వాస్పత్రులను అభివృద్ధి పరుస్తున్నామన్నారు.మిర్యాలగూడలో ఏరియాస్పత్రిని 200 పడకల ఆస్పత్రిగా మారుస్తున్నామని చెప్పారు.ప్రభుత్వాస్పత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.నియోజవర్గ స్థాయిలో 28 పల్లె దవఖానలు, పట్టణంలో రెండు బస్తీ దవఖానాలు ఏర్పాటు చేశామన్నారు. గ్రామీణ స్థాయిలోనే మెరుగైన వైద్య సేవలు అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ తిరునగర్ భార్గవ్, వైస్‌చైర్మెన్ కుర్ర విష్ణు, వర్షిత ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ కుటాల రాంబాబు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చేకూరి హనుమంతరావు,సుశ్రుత గ్రామీణవైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు హనుమంతరావు, కౌన్సిలర్ మహమ్మద్ ఇలియాజ్, గ్రామీణ వైద్యుల సంఘం రాష్ట్ర నాయకులు తన్నీరుసత్యనారాయణ, ఆర్థోపెడిక్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి, ఆయా సంఘాల నాయకులు డాక్టర్ మునీర్, మల్సూర్, హుస్సేన్, గోవర్ధన్, ద్రోణాచారి, కెమిస్ట్రీ అసోసియేషన్ అధ్యక్షులు గోవర్ధన్, జానిపాషా, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన సంఘం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

నవతెలంగాణ-దామరచర్ల

మిర్యాలగూడ పట్టణంలో జరిగే తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం మూడవ రాష్ట్ర మహాసభలకు గిరిజనులు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు వినోద్‌నాయక్ ,సీనియర్ నాయకులు పాపానాయక్ కోరారు.దామరచర్లలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పోడు భూముల హక్కుల కోసం ,12 శాతం రిజర్వేషన్ కోసం తోపాటు గిరిజనులపై జరుగుతున్న దాడులపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ పోరాటాలు ఉద్యమాలు కొనసాగిస్తున్న ఏకైక సంఘం గిరిజన సంఘం అన్నారు. ముఖ్యంగా ఈ రాష్ట్ర మహాసభలో గిరిజన ప్రజల ల యొక్క ఇబ్బందులను ,అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలను ఏర్పాటు చేసింది గాని అభివృద్ధికి సరిపడా బడ్జెట్ కేటాయించడం జరగట్లేదన్నారు. దీనికి గాను ఒక ప్రత్యేక గిరిజన అభివృద్ధి బోర్డును ఏర్పాటు చేయాలని, ట్రైకార్‌లోను బ్యాంకులతో సంబంధం లేకుండా గిరిజనులకు అందించాలని కోరారు. గిరిజన బంధువు పథకం ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రనాయక్, జిల్లా కమిటీ సభ్యులు భూక్యావిజయ్, బాలు,రాజు తదితరులు పాల్గొన్నారు.



శ్రద్ధాంజలి ఘటించిన ఎమ్మెల్యే గాదరికిషోర్

నవతెలంగాణ-మర్రిగూడ

ఇటీవల హైదరాబాద్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మర్రిగూడ విద్యార్థిని, నల్లగొండ జిల్లా సీనియర్ జర్నలిస్ట్, స్టార్ నైన్ జిల్లా కరస్పాండెంట్ మానె శోభన్ బాబు కుమార్తె మానె సంకీర్తనకు మంగళవారం తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ వారి స్వగ్రామమైన మర్రిగూడ మండలం లెంకలపల్లి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా ఆయన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ప్రభుత్వం తరఫున సహాయ సహకారాలు అందేటట్లు చూస్తానని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో ఫ్లోరోసిస్ విముక్తి రాష్ట్ర సమితి కన్వీనర్ కంచకట్ల సుభాష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు సిరిపంగి శ్రీనివాస్,ఏపీఎం సంకు హరి, ఎస్సై సైదా బాబు, జర్నలిస్టులు, వనమాల మహేష్, చాంద్ పాషా, దామెర యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.

సమ్మెను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-దామరచర్ల

అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ ఈ నెల ఒకటవ తేదీ నుండి మూడు రోజుల పాటు జరిగే సమ్మెలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ బి.దయానంద దామరచర్లలో మంగళవారం పిలుపునిచ్చారు.తక్షణమే అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని కోరారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని మంగళపల్లి గ్రామానికి చెందిన పర్వతం శంకర్ ఇటీవల ఆత్మహత్య చేసుకున్నాడు. ఆ కుటుంబాన్ని మంగళవారం బీఆర్ఎస్ నాయకులు బచ్చుపల్లి గంగాధర్‌రావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన శంకర్ కుటుంబాన్ని ఆదుకునేందుకు రూ. 15000 ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట ఎస్ఎంసి చైర్మన్ సురేష్, నాయకులు రంగప్ప, తుమ్మల నగేష్, గుడ్డేటి సైదులు, పర్వతం సైదులు, బిజిఆర్ సైన్యం ప్రతినిధులు పాల్గొన్నారు.



విద్యార్థులు పరిశోధనలపై దృష్టి పెట్టాలి

- రిజిస్ట్రార్ ఆచార్య తుమ్మ కృష్ణారావు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

విద్యార్థులు పరిశోధనల పై దృష్టి సారించి దేశ అభివృద్ధికి తోడ్పడాలనిరిజిస్ట్రార్ ఆచార్య తుమ్మ కృష్ణారావు సూచించారు. మంగళవారం సర్ సివి రామన్ జన్మదినాన్ని పురస్కరించుకొనిమహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం లో జాతీయ సైన్స్ దినోత్సవ సంబరాలు ఘనంగా జరిగాయి. సైన్స్ ఫెయిర్ ను రిజిస్ట్రార్ ఆచార్య తుమ్మ కృష్ణారావు ప్రారంభించి మాట్లాడుతూ సమాజంలోని ప్రజలు ఎదుర్కొనే సవాళ్లనే పరిశోధనా అంశాలుగా స్వీకరించి శోధించి మానవాళికి ఉపయుక్తమైన ఆవిష్కరణలతో ముందుకు రావాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రయోగాల ప్రదర్శన ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమంలో సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య అన్నపూర్ణ, ఓ ఎస్ డి ఆచార్య అల్వాల రవి, డాక్టర్ డి రమేష్, డాక్టర్ మచ్చేందర్ డాక్టర్ బిక్షమయ్య డాక్టర్ రమేష్ డాక్టర్ రామ్ చందర్ గౌడ్ తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.





రహదారిపై విద్యార్థుల రాస్తారోకో

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం బిటెక్ విద్యార్థి నవీన్ హత్యకు కారకులను వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం విద్యార్థులు నార్కట్‌పల్లి -అద్దంకి రహదారి మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ముందు భారీ ఎత్తున విద్యార్థులు రాస్తారోకో నిర్వహించారు దీంతో భారీగా వాహనాలు నిలిచిపోయాయి వాహనదారులు ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఏబీవీపీ నాయకులు అభినవ్,, పరశురాం మాట్లాడుతూ నే నవత్ హత్యకు కారకులైన హరి హర కృష్ణ ,తో పాటు హత్యలో ప్రమేయం ఉన్నవారినందరిని గుర్తించి ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి ఉరి తీయడం కానీ ,వెంటనే షఉట్ చేయాలని డిమాండ్ చేశారు.



పదోతరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

నవతెలంగాణ-మునుగోడు

పదోతరగతిలో విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ వహించి ఉపాధ్యాయుల సూచనలతో ఉత్తమమైన ఫలితాలను సాధించి పాఠశాలకు , తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తేవాలని కార్మిక సంక్షేమ శాఖ బోర్డు మెంబర్ గుర్రం వెంకటరెడ్డి విద్యార్థులకు సూచించారు. మంగళవారం మండలంలోని పలివెల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పి ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు సేవ కార్యక్రమం చేయాలని ఆలోచన రావడం గొప్ప విషయం అన్నారు. పి ఆర్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పాండురంగారావు తెలంగాణ ఉద్యమంతో పాటు ప్రజా చైతన్య ఉద్యమాలు తన పాటల ద్వారా ఎంతో మందిని చైతన్యం చేస్తున్నారని ఇలాంటివారు సమాజానికి చాలా అవసరం ఆయన అన్నారు. పి ఆర్ ఆర్ ఫౌండేషన్ అందించిన స్టడీ మెటీరియల్ విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించి ఎంతో చరిత్ర కలిగిన పలివెల గ్రామానికి పేరు సంపాదించి మంచి ఉన్నతమైన స్థాయిలో స్థిరపడాలన్నారు.ఈ కార్యక్రమంలో పి ఆర్ ఆర్ ఫౌండేషన్ ఫౌండర్ చెల్లం పాండురంగారావు, ప్రధానోపాధ్యాయులు ఎస్వీ దత్తీస్వరం, దామోదర్ రెడ్డి,నరసింహ,అంజి,వాణి, స్వాతి, శివ,తదితరులు పాల్గొన్నారు.



కట్టంగూర్ అభివృద్ధిని అడ్డుకుంటున్న ఎమ్మెల్యే

- సర్పంచ్ చెనగోని సతీష్

నవతెలంగాణ-కట్టంగూర్

ఫిబ్రవరి 28 సొంత పార్టీ సర్పంచ్ అయినా తనపై కుట్రలు చేస్తూ స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గ్రామ అభివృద్ధిని అడ్డుకుంటూ, అవినీతిపరుల కొమ్ము కాస్తున్నాడని స్థానిక సర్పంచ్ చెనగోని సతీష్ ఆరోపించారు. మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో వార్డు సభ్యులతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య టిఆర్ఎస్ పార్టీలో చేరినప్పటి నుంచి తనను అనేక ఇబ్బందుల గురి చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. తనపై కక్ష కట్టి ఎలాంటి అక్రమాలకు పాల్పడకున్న చెక్ పవర్ ను రెండుసార్లు రద్దు చేయించారని చెప్పారు. తన వెంట ఉంటేనే సహకరిస్తానని చెప్పగా కొన్ని నెలలపాటు ఆయన వెంట తిరిగానని ఐనా గ్రామ అభివృద్ధికి ఎలాంటి సహకారం అందించలేదని తెలిపారు. సీఎం కేసీఆర్ గ్రామాల అభివృద్ధి కొరకు ప్రత్యేక నిధులు 40 లక్షలు మంజూరు చేయగా అట్టి నిధులను పాలకవర్గం తీర్మానం లేకుండా ఇష్టారీతిగా, నాణ్యత లేకుండా పనులు చేపట్టారని చెప్పారు.ఉపసర్పంచ్ పై 11 మంది వార్డు సభ్యులు అవిశ్వాస ప్రకటించగా తీర్మానం నెగ్గినా నెలలపాటు దానిని అమలుకాకుండా ఎమ్మెల్యే అడ్డుకున్నారని ఆరోపించారు. చివరకు కోర్టుకు వెళ్లగా కోర్టు ఉప సర్పంచ్ తొలగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఉపసర్పంచ్ స్థానంలో మరో వార్డు సభ్యునికి చెక్ పవర్ ను వెంటనే ఇవ్వాల్సి ఉండగా ఎమ్మెల్యే అడ్డుపడి చెక్ పవర్ ను రాకుండా చేస్తున్నారని, దీంతో పాలనాపరమైన ఇబ్బందులు వస్తున్నాయని, సిబ్బందికి జీతాలను కూడా ఇచ్చే పరిస్థితి లేదని చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్, జిల్లా మంత్రి జగదీశ్వర్ రెడ్డి, పై అధికారులు విచారణ జరిపి వార్డు సభ్యునికి చెక్ పవర్ ను వెంటనే కల్పించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు సమావేశంలో వార్డు సభ్యులు పొడిచేటి శ్రీకాంత్, కాపుగంటి గోపి, నిమ్మల యాదయ్య, గోశిక భాగ్యలక్ష్మి, ఊటుకూరి లక్ష్మి ఉన్నారు.



వసంతచారికి ఘన నివాళి

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలం కొండూరు గ్రామానికి చెందిన అమరుడు ముక్కుబోజు వసంతచారి నాల్గో వర్ధంతి సందర్భంగా మంగళవారం సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో వారి స్థూపానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆపార్టీ మండలకార్యదర్శి ఏర్పుల యాదయ్య మాట్లాడుతూ వసంతచారి కమ్యూనిస్టు పార్టీ చేసిన సేవలు మరువలేనివన్నారు.కమ్యూనిస్టుగా ఏమైనా ఆయన ఆశయసాధనకోసం కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వసంతచారి సతీమణి ముక్కుబోజు భిక్షమ్మ, మండల కమిటీ సభ్యులు కొట్టంయాదయ్య, మైల సత్తయ్య ఉప్పునూతల వెంకటయ్య, సొప్పరి హనుమంతు, ఎద్దు అంజయ్య, పెరుమాండ్ల మంజుల, తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
3
బుధవారం 01 మార్చి 2023



'నవతెలంగాణ' వార్తా కథనానికి స్పందన

నవతెలంగాణ-నూతనకల్

నవతెలంగాణ దినపత్రికలో ప్రసరించిన చెరువు నీరు వృథా..చేపల కోసమేనా అనే కథనానికి మంగళవారం తహసీల్దార్ జమీరోద్దీన్, ఐబీ ఏఈ శ్రీకాంత్ స్పందించారు.మండలపరిధిలోని తాళ్లసింగారంలో స్థాయిలో తీసి ఉన్న రేగులకుంట తూములను పూడ్చి వేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అను మతులు లేకుండా తూములను తీసి చెరువునీటిని వృథా చేస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా దొంతగాని లక్ష్మమ్మగౌడ్

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా మున్సిపల్ మాజీ చైర్మెన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ తల్లి దొంతగాని లక్ష్మమ్మగౌడ్‌ను నియమిస్తూ మంగళవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఈ సందర్భంగా లక్ష్మమ్మగౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సహకారంతో మార్కెట్ కమిటీని అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలిపారు.





కోదాడలో...

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు సోమపంగు రాధాకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం హైదరాబాదులో నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది ముగింపు పాదయాత్ర సందర్భంగా మండల గ్రామపంచాయతీ సిబ్బంది సీఐటీయూ ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు వాహనాల ద్వారా బయల్దేరారు.వాహనాలను జెండా ఊపి ఆయన ప్రారంభించి మాట్లాడారు.గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల కోసం ఈనెల 12న పాలకుర్తి నుండి ప్రారంభించిన పాదయాత్ర ముగింపు సందర్భంగా వెళుతున్నామన్నారు.పంచాయతీ కార్మికులు కనీస వేతనం నెలకు రూ.26000 ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. మల్టీపర్పస్ విధానాన్ని తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ముత్తయ్య, కరీం, లింగయ్య, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, స్వాతి, లలిత, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

మునగాల : తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామ పంచాయతీ కార్మికులు హైదరాబాద్‌కు తరలివెళ్లారు. కార్యక్రమాన్ని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం జెండా ఊపి ప్రారంభించారు.తరలివెళ్లిన వారిలో తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ అనుబంధ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వాసమేకల వెంకటేశ్వర్లు, బండారు గురవమ్మ, గ్రామ పంచాయతీ కార్మికులు మామిడి వెంకన్న, రామారావు, కె.పరుశ రాములు, రాములు, డి.రవి, ఆర్.వెంకటయ్య, బి.రాజు, బ్రహ్మం, మధు, ఎల్లమ్మ, పార్వతి, నాగేంద్ర, రాములమ్మ వీరబాబు, పరుశరాములు ఉన్నారు.



మహిళల పురోగభివృద్ధితోనే సమాజ ప్రగతి

నవతెలంగాణ-కోదాడరూరల్

మహిళల పురోగభివృద్ధితోనే సమాజ ప్రగతి సాధ్యమవుతుందని తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ ఆకుల లలిత పేర్కొన్నారు.మంగళవారం హైదరాబాదు నగరంలోని చందానగర్ సుప్రజా రెసిడెన్సీలో మున్నూరుకాపు అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ సర్దార్ పూటం పురుషోత్తమరావు పటేల్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటైన మున్నూరు కాపు మహిళా పరస్పర సహకార పొదుపు, పరపతి సంఘం(మహిళా బ్యాంక్) డైరెక్టర్ల ఎన్నిక కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్నూరు కాపు మహిళలు స్వశక్తి, స్వాలంబన సాధించేందుకు మహిళా బ్యాంకు ఏర్పాటు చేయడం శుభపరిణామమన్నారు.మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ఈ బ్యాంకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.మహిళల ఆర్థికప్రగతి సాధించేందుకు ఏర్పాటైన ఈ బ్యాంకు దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.అనంతరం రాష్ట్రవ్యాప్తంగా 45 మంది మహిళా డైరెక్టర్లను ఎన్నుకున్నారు.ఇందులో కోదాడకు చెందిన పీఏసీఎస్ చైర్మెన్ ఆవుల రామారావు సతీమణి ఆవుల విజయలక్ష్మీ డైరెక్టర్‌గా నియామకం అయ్యారు.ఈ సందర్భంగా ఆవుల రామారావు దంపతులు ఆకులలలితను శాలువా,పూలబొకేతో ఘనంగా సన్మానించారు.ఈ సమావేశంలో అపెక్స్ కౌన్సిల్ కోరం కనకయ్య, ప్రముఖ వ్యాపారవేత్త తుడి ప్రవీణ్, పొట్ట జగన్మోహన్‌రావు, మామిళ్ళ శ్రీనివాస్, వేల్పుల శ్రీనివాస్,కర్నాకర్‌రావు, ఆకులస్వామి, వివేక్, పాల్గొన్నారు.



ప్రజల కోసం పరితపించిన మోహన్‌రావు

నవతెలంగాణ-నేరేడుచర్ల

కడదాకా కమ్యూనిస్టుగా. మార్క్సిస్టు పార్టీ మార్గదర్శకుడిగా ఆదర్శవంతమైన జీవితం గడిపి ఎర్రజెండా నాయకత్వంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పరితపించిన వ్యక్తి పారేపల్లి మోహన్‌రావు అన్నారు.ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీసభ్యులు కె.అనంతప్రకాష్, కొదమగుండ్ల నగేష్,సిరికొండ శ్రీను అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయం అరిబండి భవన్‌లో పారేపల్లి మోహన్‌రావు 3వ వర్ధంతి సందర్భంగా. నిర్వహించిన సభలో ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేరేడుచర్ల ప్రాంతంలో ఎస్ఎఫ్ఐ విద్యార్థి ఉద్యమ నిర్మాతగా, ఎంతోమంది విద్యార్థి ఉద్యమకారుల తయారుచేసి మార్క్సిస్టు పార్టీకి అందించిన నేతగా మోహన్‌రావు పేరుగాంచారన్నారు.ప్రజాఉద్యమాలలో విద్యార్థి యువజన సంఘ నాయకునిగా, కమ్యూనిస్టు పార్టీ నాయకునిగా ఉంటూ నేరేడుచర్ల గ్రామపంచాయతీలో వరుసగా మూడుసార్లు వార్డు సభ్యుడుగా ఎన్నికై ప్రజా సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని కృషి చేశారన్నారు.పాత్రికేయునిగా నిత్యం ప్రజాఉద్యమాలను పత్రికారంగంలో ప్రతిబింబించేలా కృషి చేశారన్నారు.అలాంటి వ్యక్తి క్యాన్సర్ మహమ్మారి సోకి అనారోగ్య కారణాలతో మరణించడం బాధాకరమన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనంజయనాయుడు,సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కుంకు తిరుపతయ్య,బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరిసైదులు, సీఐటీయూ జిల్లా నాయకురాలు వరలక్ష్మీ, ఐద్వా జిల్లా నాయకురాలు మొగిలిచర్ల రుద్రమ్మ, సీఐటీయూ మండలకన్వీనర్ నీల రామ్మూర్తి, రైతుసంఘం మండలకార్యదర్శి పాతూరి శ్రీనివాసరావు, సీపీఐ(ఎం) శాఖకార్యదర్శులు ఎస్కె హఫీజ్, ఎడ్లసైదులు, మోసయ్య, గిరిజనసంఘం జిల్లా నాయకులు కోటినాయక్, మహిళా సంఘం నాయకులు కృష్ణవేణి,ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు చిత్తలూరి బాలసైదులు, ఎస్కె.మదార్, చిలకరాజు వీరస్వామి,కొమ్మరాజు గణేష్, సీపీఐ నాయకులు లక్ష్మీ, చిలకరాజు శ్రీను, రావుల సత్యం,సింహాద్రి పాల్గొన్నారు.

రాఘవపురంలో కంటివెలుగు ప్రారంభం

తిరుమలగిరి : మండలంలోని రాఘవపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం 2వ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ నేమురుగొమ్ముల స్నేహలత ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మల్లెల వందన, బిచ్చునాయక్, ధరావత్ మహేష్ ,క్యాంప్ డాక్టర్ సమత రాణీ,ఆప్తమలజిస్ట్ రాజేందర్, సూపర్‌వైజర్ రామచంద్ర, సంధ్యా రాణి, పంచాయతీ కార్యదర్శి సరళ, రజిత,యశోధ, ఎల్లేష్ పాల్గొన్నారు.

కేసీఆర్‌తోనే కులవృత్తులకు పూర్వ వైభవం

- దేశంలోనే సూర్యాపేటను నెంబర్‌వన్‌గా చేస్తా
- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

దర్జీ బతుకుల్లో దర్జా మాయం అవడానికి కారణం కేంద్ర ప్రభుత్వాన్ని నడిపిస్తున్న బీజేపీయేనని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ఆరోపించారు. మంగళవారం స్థానిక సూర్యాపేట ఫంక్షన్‌హాల్లో మేరు సంఘం ఆధ్వర్యంలో జరిగిన ప్రపంచ టైలర్స్ డే వేడుకలో ఆయన మాట్లాడారు.మంత్రి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ముఖ్యమంత్రి కేసీఆర్ వల్లే కులవృత్తులకు పూర్వవైభవం లభించిదన్నారు.బీజేపీ విధానాలతో కులవృత్తులు కుదేలవుతున్నాయన్న మంత్రి అదానీ, అంబానీల కోసం చేతి వృత్తులకు అన్యాయం చేస్తున్న బీజేపీని దేశం నుండి తరిమి కొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు.గతంలో మేరు కులానికి చెందిన వారు మాత్రమే దర్జీ వృత్తిని చేపట్టేవారు పండుగలు, శుభకార్యాల సమయంలో వారికి చేతినిండా పని ఉండేదని పేర్కొన్నారు.



తిందామన్నా తీరిక ఉండేది కాదన్నారు.కానీ బీజేపీ ప్రభుత్వం వచ్చాక అదానీ, అంబానీ వంటి కార్పొరేట్‌ల కోసం దర్జీల జీవితాలను చీకట్లోకి నెడుతున్నారని మండిపడ్డారు.అదానీ, అంబానీల రెడీమేడ్ దుస్తుల రాకతో పరిస్థితి దయనీయంగా మారిందిన్నారు. మార్కెట్‌లోకి వస్తున్న కొత్త కొత్త ఫ్యాషన్‌లకు అనుగుణంగా బట్టలు కుట్టే నేర్పు ఉన్నా.. రెడీమేడ్ దుస్తుల వల్ల వారికి ఆదరణ తగ్గుతూ వస్తోందన్నారు.ప్రపంచంలోనే అత్యధిక జానాబా ఉన్న భారతదేశంలో కార్పొరేట్ల అవసరం లేదన్నారు.కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక మళ్ళీ కుల వృత్తుల కు ప్రోత్సాహం లభించిందన్నారు.

'చలో ఢిల్లీ'ని జయప్రదం చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి

నవతెలంగాణ-అర్వపల్లి

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో 10 లక్షల మందితో జరిగే ప్రదర్శన జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు.కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రైతువ్యతిరేక చట్టాలను దొడ్డిదారిన అమలు చేయడానికి ప్రయత్నిస్తుందన్నారు.ఈ నల్లచట్టాలను నిరసిస్తూ ఉపాధి హామీ చట్టాలను నిర్వీర్యం చేస్తూ పేదవారి కడుపును కొడుతుందని విమర్శించారు.



బడ్జెట్‌లో నిధులను తగ్గించిందన్నారు.కేంద్ర విధానాలను నిరసిస్తూ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొలిశెట్టియాదిగిరిరావు, మండల కార్యదర్శి వైద్య శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం,శేఖర్, నర్సింహారావు, సరోజ, విజయ,అవిలయ్య,శికవెంకన్న, అబ్బులు, మేడమైన సైదులు, వైద్య సైదులు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

పిల్లలమర్రి మత్స్య పారిశ్రామిక సొసైటీని రద్దు చేయాలి

- జిల్లా మత్స్య శాఖ అధికారి కార్యాలయం వద్ద మత్స్య కార్మికుల నిరసన

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

60 ఏండ్ల నుండి ఒకటే సొసైటీ గా వున్న సూర్యాపేట, పిల్లలమర్రి, రాయినిగూడెం, కేటీఅన్నారం మత్స్య పారిశ్రామిక సొసైటీని విడగొట్టి పిల్లలమర్రి సొసైటీని ప్రత్యేక సొసైటీగా గుర్తిస్తూ జిల్లా ఫిషరీస్ డిపార్మెంట్ అధికారి ఇటీవల ఉత్తర్వులు జారీ చేయడాన్ని నిరసిస్తూ జిల్లా కేంద్రంలోని మత్స్య శాఖ కార్యాలయం వద్ద సూర్యాపేట, రాయనిగూడెంకు చెందిన వందలాదిమంది మత్స్య కార్మికులు, ముదిరాజ్‌లు పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సూర్యాపేట మత్స్య పారిశ్రామిక సంఘం నాయకులు మాట్లాడారు.ఇంతకాలం ఉమ్మడిగా కొనసాగిన సూర్యాపేట సొసైటీని మత్స్య శాఖ అధికారులు ఎవ్వరికి చెప్పకుండా, ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా చాటుమాటున పిల్లలమర్రి సొసైటీని ఏర్పాటు చేశారన్నారు.ఈ విషయం సూర్యాపేట సొసైటీ కార్యవర్గ సభ్యులకు చెప్పకుండా చేశారని ఆరోపించారు.రాయనిగూడెం గ్రామంలో దాదాపుగా 300 మంది చేపల చెరువు మీద ఆధారపడి జీవిస్తున్నారని, వీరి ప్రధాన వృత్తి చేపలు పట్టి జీవించడమేనన్నారు.కానీ అధికారులు తీసుకున్న నిర్ణయాల మూలంగా వందలాది కుటుంబాలు జీవనోపాధి కోల్పోయి రోడ్డున పడ్డాయన్నారు.జిల్లా అధికారులు తెచ్చిన జీఓను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ డీఎఫ్ఓ



కార్యాలయం ముందు ధర్నాకు దిగామన్నారు.అనంతరం డీఎఫ్ఓ రూపేందర్‌సింగ్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట మత్స్య పారిశ్రామిక అధ్యక్షులు సారగండ్ల కోటయ్య, ఉపాధ్యక్షులు నల్లమేకలవెంకన్న, ప్రధానకార్యదర్శి నందనబోయిననాగరాజు, కోశాధికారి ఇండ్ల సురేష్, డైరెక్టర్లు కోల నిరంజన్, మోర జానకిరాములు, నల్లమేకల అంజయ్య, మారిపెద్ది ముత్తమ్మ, ఇండ్లలక్ష్మమ్మ, రాయనిగూడెం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మానకఎల్లయ్య, మంత్రి వెంకన్న, నల్లమేకల నాగయ్య, నల్లమేకల సైదులు, రావుల వీరశేఖర్, సందరబోయిన శంకర్, నల్లమేకల లచ్చయ్య, మంత్రి జానయ్య, మేకల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ఐసీడీఎస్ రక్షణ, అంగన్‌వాడీల హక్కుల కోసం..

1,2,3వ తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా జరిగే సమ్మెలో ఉద్యోగులు పాల్గొనాలి

నవతెలంగాణ-సూర్యాపేట

నూతన విద్యా విధానం పేరుతో ఐసీడీఎస్‌ను నిర్వీర్యం చేసి, పేద ప్రజల పిల్లలకు అన్యాయం చేసి, అంగన్‌వాడీ ఉద్యోగుల ఉపాధిని దెబ్బ తీసే విధానాలకు వ్యతిరేకంగా మార్చి 1,2,3వ తేదీల్లో తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగే సమ్మెలో ఉద్యోగులు ఐక్యంగా పాల్గొని జయప్రదం చేసి హక్కులు సాధించుకోవాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.మంగళవారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్ర స్థాయిలో పరిష్కరించాల్సిన సమస్యలు కూడా తెలంగాణ ప్రభుత్వంపెడ చెవిన పెట్టడం విచారకరమన్నారు.పర్మినెంట్, కనీసవేతనం, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత, లాంటి సౌఖ్యరాలు కూడా రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చేయడం లేదన్నారు.తెలంగాణ ప్రభుత్వము ఏర్పడక ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం 13 రోజుల పాటు పెద్దఎత్తున సమ్మె చేశామన్నారు.అప్పటి ప్రభత్వం హామీ ఇచ్చి దాట వేసిందన్నారు.తెలంగాణ ప్రభత్వం తెచ్చు కుంటే మన ప్రభుత్వంమన సమ్యసలు పరిష్కారం చేస్తుందని ఆశ పడి ప్రత్యేక రాష్ట్రం కోసం కొట్లాడి సాధించుకున్నప్పటికి 9 ఏండ్ల పాటు ఎదురు చూసినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమస్యలు పరిష్కారం కోసం కనీసం దృష్టి పెట్టక పోవడం అన్యాయమని ధ్వజమెత్తారు.ముఖ్యమంత్రి కేసీఆర్ అంగన్‌వాడీ టీచర్లను ప్రగతి భవన్ పిలిపించుకొని మీరు వర్కర్లు కాదు... టీచర్లనీ(ఉద్యోగులు)అని పేరు పెట్టారని కాగా పేరు మాత్రం మారింది కానీ బతుకులు మాత్రం మారలేదన్నారు.గౌరవ వేతనం తప్ప జీతాలు పెరగలేదని విమర్శించారు.

రాజ్యాంగహక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిది

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌రాజ్యాంగం ద్వారా కల్పించిన ప్రతి హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి,జెడ్పీటీసీ జీడి భిక్షం అన్నారు.మంగళవారం మండలపరిధిలోని ఎండ్లపల్లి గ్రామంలో పౌర హక్కులదినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థికంగా, సామాజికంగా, ముందుకు పోవాలని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కన్న కలలను నిజం చేయడం కోసం మనమందరం కలిసి మెలిసి ఉండలన్నారు. ఎస్సీ కమ్యూనిటీ హాల్,మౌలిక వసతులు లేక నిరుపయోగంగా ఉందన్నారు.మంత్రి జగదీష్‌రెడ్డి



దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారమయ్యేలా కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ఎంపీపీ శ్రీనివాసనాయుడు,విజిలెన్స్ కమిటీ సభ్యులు చిన్నశ్రీరాములు, సర్పంచ్ సుగుణమ్మ ,ఎంపీటీసీ సరిత, తహసీల్దార్ వెంకన్న,ఆర్ఐ రవి, సూపరింటెండెంట్ లక్ష్మీ, మాజీ సర్పంచ్ సుదర్శన్‌రెడ్డి, వార్డు సభ్యులు రవి, వెన్నెల, జానయ్య సువర్ణ, జానయ్య, హైస్కూల్ హెడ్మాస్టర్ వసివుల్లా, ప్రైమరైస్ స్కూల్ హెచ్ఎం వెంకటేశ్వర్లు, గ్రామ కార్యదర్శి గీత, ఏఈఓ చైతన్య,లక్ష్మీ, అంగన్వాడీ టీచర్లు భాగ్యలక్ష్మి, పద్మ, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

బైరి నరేష్‌కు రక్షణ కల్పించాలి

నవతెలంగాణ-నూతనకల్

భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షులు బైరి నరేష్‌పై బీజేపీ, ఆర్ఎస్ఎస్,బజరంగ్‌దళ్, హిందూవాహిని కార్యకర్తలు చేస్తున్న దాడిల నుండి అతనికి రక్షణ కల్పించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.తమ సిద్ధాంతాలు నమ్మకాలను చట్టానికి లోబడి ప్రచారం చేసుకుని హక్కు పౌరులకు రాజ్యాంగం కల్పించిందన్నారు.బీజేపీ దాని అనుబంధ సంఘాలు గుమిగూడి అరాచకాలు చేసి భౌతికదాడులకు పాల్పడుతున్నారు.రాష్ట్రంలో ప్రశాంత వాతావరణానికి భంగం కలిగించే ఈ తరహా దాడులను ప్రజాస్వామికవాదులు ఖండించాలని విజ్ఞప్తి చేశారు.



విద్యార్థులు సైన్స్‌పై పట్టు సాధించాలి

నవతెలంగాణ-తుంగతుర్తి

జ్ఞానంతో కూడిన విద్య వల్లనే,విద్యార్థుల మేధాశక్తి ప్రజ్వరిల్లి బావిభారత పౌరులను తీర్చిదిద్దుకోగలమని మండలపరిధిలోని గిరిజనసంక్షేమ గురుకులకళాశాల వైస్ ప్రిన్సిపాల్ నీలారాణి అన్నారు.మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సివి రామన్ చిత్రపటానికి పూలమాలలేసి జ్యోతిప్రజ్వలనగావించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.సివి రామన్ ను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు సైన్స్‌పై పట్టు సాధించాలని సూచించారు.విద్యార్థుల్లో దాగున్న సృజనాత్మకతను వెలికి తీయడానికి సైన్స్‌ఫేర్ చాలా ఉపయోగపడుతుందన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన వివిధ రకాల నమూనాలను ప్రదర్శించి,అవి పనిచేసే విధానాన్ని అందరికీ వివరించారు. విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలు పలువుర్ని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం వేణుగోపాల్, షేక్ సలీం, రమాదేవి, స్వరూప, రజిని ,బింగి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో కోదండరామాపురం అగ్రస్థానం

నవతెలంగాణ-మునగాల

వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో కోదండరామాపురం గ్రామ పంచాయతీ అగ్రస్థానంలో ఉందని జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య తెలిపారు.ఈ సందర్భంగా గ్రామంలో జాతీయ ఉత్తమ పంచాయతీ ఆవార్డుల కోసం మంగళవారం లఘుచిత్రం చిత్రీకరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఆకుపాముల గ్రామ పంచాయతీలో కొనసాగిన కోదండరామాపురం ప్రస్తుతం నూతన గ్రామపంచాయతీగా ఏర్పడిందన్నారు. గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో 260 మంది జాబ్‌కార్డులు కలిగి ఉంటే 116 మందికి 100 రోజుల పని కల్పించి రాష్ట్రంలోనే తృతీయ స్థానంలో నిలిచిందని తెలిపారు.వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో అగ్రస్థానంలో నిలిచిన సందర్భంగా నేడు జాతీయ ఉత్తమ పంచాయతీ అవార్డ్స్ కోసం లఘుచిత్రం చిత్రీకరణ కార్యక్రమం నిర్వహించామన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ దేవరకొండ రమేష్‌ను పలువురు అధికారులు అభినందించారు.ఈ కార్యక్రమంలో డీఎల్‌పీఓలు శ్రీరామ్, సాంభిరెడ్డి, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపీఓ భూపాల్‌రెడ్డి, డీఆర్డీఏ అధికారి లక్ష్మీనారాయణ, సర్పంచ్ దేవరకొండ రమేష్, ఉపసర్పంచ్ సుంకి కృష్ణారెడ్డి, గ్రామ పంచాయతీ వార్డుసభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

జాన్‌పహాడ్ దర్గా అభివృద్ధికి నిరంతర కృషి

నవతెలంగాణ-పాలకీడు

మండలంలోని జాన్‌పహాడ్ దర్గా గ్రామపంచాయతీ అభివృద్ధికి నిరంతరంగా కృషి చేస్తానని పాలకవీడు జెడ్పీటీసీ మాలోతు బుజ్జి మోతిలాల్‌నాయక్ స్పష్టం చేశారు.మంగళవారం గ్రామపంచాయతీ పరిధిలో రూ.13 లక్షలతో చేపట్టనున్న సీసీరోడ్డు నిర్మాణపనులను ఎంపీపీ భూక్యాగోపాల్‌తో కలిసి ప్రారంభించి మాట్లాడారు.మండల అభివృద్ధికి సహకరించాలని కోరిన వెంటనే నల్లగొండఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఈజీఎస్ నుండి రూ 8 లక్షలు మంజూరు చేయించగా జెడ్పీ చైర్‌పర్సన్ దీపికా యుగంధర్ రావు సహకారంతో మరో రూ.5 లక్షల ఈజీఎస్ నిధులతో పనులు చేపడు తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ రమావత్‌గౌరిరాజు, ఎంపీటీసీలు బానోతు విజయవెంకటి, కవిత నీమానాయక్, బెట్టేతండా సర్పంచ్ మాలోతు మోతిలాల్ నాయక్, దర్గా పూజారి జానిబాబా, కాంగ్రెస్ నాయకులు రాములు, నాగరాజు, మల్లయ్య పాల్గొన్నారు.



సైబర్‌నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-మద్దిరాల

సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జమీందార్ మల్లయ్య అన్నారు.మంగళవారం మండలపరిధిలోని రెడ్డిగూడెం గ్రామంలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు ఫోన్ ఆధార్ కార్డు ఓటీపీ నెంబర్లను అడిగి ఘరానా మోసాలకు పాల్పడుతున్నారని, ఎవరైనా బ్యాంకు ఆధారాలు గాని అడిగినచో వారు ఎవరో తెలుసుకొని సమాచారం ఇవ్వాలన్నారు. లేనట్లయితే వారి ఖాతాలో ఉన్న డబ్బులు కాజేస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో ఎవరైనా అపరిచితమైన వ్యక్తులు వచ్చినచో పోలీసు శాఖకు 100కు డయల్ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది శ్రీనివాస్, చంద్రయ్య, కళ్లెం మధు, గ్రామస్తులు చాపల వెంకన్న, తాందారి ప్రతాప్‌గౌడ్,రేటినేని వెంకటయ్య, గుండాల కిరణ్, జెన్నయ్య, దుగ్యాల కిషన్‌రావు, గుండాల లింగయ్య పాల్గొన్నారు.



ప్రీతి మృతికి నిరసనగా గిరిజనసంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ

నవతెలంగాణ-హుజూర్ నగర్

వైద్య విద్యార్థి ధరావత్ ప్రీతి మృతికి నిరసనగా పట్టణంలోని మిర్యాలగూడ రోడ్డు నుండి పాత బస్టాండ్ వరకు గిరిజన సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు వెంకట్రావు, ధరావత్ నవీన్‌నాయక్,గిరిజన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నగేష్ రాథోడ్, డాక్టర్ వెంకటాద్రినాయుడు మాట్లాడారు.సీనియర్ విద్యార్థి సైఫ్ ర్యాగింగ్ భూతానికి తట్టుకోలేక మత్తు ఇంజక్షన్ తీసుకొని ప్రీతిచనిపోయిన సంఘటన గిరిజన సమాజాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు.ప్రీతి మృతికి కారణమైన సైఫ్‌ను ఎన్‌కౌంటర్ చేయాలని, ప్రీతి కుటుంబంలో ఒకరికి గ్రూప్-1 స్థాయి ఉద్యోగం ఇవ్వాలని కోరారు.వారి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఇలాంటి ఘటనలు తిరిగి పునరావృతం కాకుండా ప్రభుత్వం చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులు సైదానాయక్, నాగునాయక్, సైదులునాయక్, కౌన్సిలర్ రాజా, రవి, చిన్నబాలాజీ, డాక్టర్ వెంకటాద్రినాయక్ డాక్టర్ జలేంద్రుడు,శ్రీను, నగేష్, సురేష్‌బాబునాయక్, నాగేశ్వరరావు,నవీన్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.





విద్యార్థులకు పుస్తక పఠనం తప్పనిసరి : ఆర్డీఓ

నవతెలంగాణ-హుజూర్‌నగర్

విద్యార్థులు బాల్యం నుండే పుస్తకపఠనం అలవాటు చేసుకోవాలని ఆర్డీఓ వెంకారెడ్డి అన్నారు.మంగళవారం స్థానిక చైతన్య టెక్నో పాఠశాలలో నిర్వహించిన జాతీయ సైన్స్ దినోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు.పుస్తక పఠనం చాలా మంచిదని, దీనివల్ల అపారమైన జ్ఞానాన్ని ఆర్జించవచ్చున్నారు.పాఠశాలలో బోధించే విద్యకు అదనంగా ఈ విజ్ఞానాన్ని సంపాదించడం వలన విద్యార్థులు భవిష్యత్‌లో ఎన్నో విజయాలను సాధించవచ్చున్నారు.అనంతరం విద్యార్థులు పాఠశాలలో తయారు చేసిన సైన్సు ప్రాజెక్టులను పరిశీలించి వాటి ప్రాముఖ్యతను అడిగి తెలుసుకున్నారు.ప్రయోగాత్మకంగా విద్యా బోధన జరిగినప్పుడు విద్యార్థుల విషయపరిజ్ఞానం పెంపొందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పోసాని వెంకటరమణ,ఇన్‌చార్జి ప్రేమ్‌సాగర్, శ్రీనివాసరెడ్డి,సౌజన్య, సంధ్య, ఏఓ వెంకటరెడ్డి పాల్గొన్నారు.

పౌరహక్కులపై అవగాహన కలిగి ఉండాలి

- మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ నేరేడుచర్ల

సమాజంలో పౌర హక్కులను ఎలా వినియోగించుకోవాలో ప్రతి పౌరుడు అవగాహన కలిగి ఉండాలని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు అన్నారు.మంగళవారం మున్సిపాల్టీ పరిధిలో 02 వ వార్డులో,మండలంలోని చిల్లేపల్లి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రెండో వార్డు కౌన్సిలర్ రణపంగ నాగయ్య, చిల్లేపల్లి సర్పంచ్ మనోజ్‌కుమార్, మున్సిపల్ మేనేజర్ అశోక్‌రెడ్డి, రెవెన్యూ ఆర్ఐ ప్రవీణ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి రమేష్,మెప్మ సిబ్బంది,వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహం పూలమాలలు



నవతెలంగాణ- ఆలేరుటౌన్
ప్రపంచ మేధావి భారత రత్న బడుగు బలహీన వర్గాల బ్రతుకు ప్రదాత డాక్టర్ భీమ్రావు రాంజీ అంబేద్కర్ విగ్రహానికి వారం ప్రతి మంగళవారం పూలమాల కార్యక్రమంలో భాగంగా 271వ వారం ను పురస్కరించుకొని బీఎస్పీ నాయకులు తుంగ కుమార్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బహుజన నాయకులు తుంగ కుమార్, గొర్రె మల్లేశం, గౌడ రవికిరణ్, పాండుతదితరులు పాల్గొన్నారు.

రైలులో గుండెపోటుతో వ్యక్తి మృతి

నవతెలంగాణ -భువనగిరిరూరల్
రైలులో గుండెపోటుతో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం జిల్లాలోని భువనగిరి మండలం నాగిరెడ్డి పల్లి రైల్వే స్టేషన్ సమీపంలో చోటు చేసుకుంది. స్థానికులు, బాధితులు ప్రకారం శ్రీకాకుళం జిల్లా పెద్ద జగన్నాథపురం గ్రామానికి చెందిన మల్లేశం కుటుంబ సభ్యులతో గ్రామానికి బయలుదేరారు. లింగంపల్లి నుండి విశాఖపట్నం వెళ్లే జన్మభూమి రైలులో ప్రయాణిస్తున్న మల్లేశంకు హార్ట్ స్ట్రోక్ రావడంతో రైలు లో ఉన్న ఓ డాక్టర్ ప్రథమ చికిత్స చేశారు. అనంతరం నాగిరెడ్డి పల్లి రైల్వే స్టేషన్ మాస్టర్ కి సమాచారం అందించారు. అక్కడి నుంచి భువనగిరి జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలి చడానికి, చికిత్స నిమిత్తం స్టేషన్ మాస్టర్ జన్మభూమి రైలు స్టేషన్ కి వచ్చే లోపు అప్పటికే అంబులెన్స్ సిద్ధం చేసి ఉంచారు. రైలు నాగిరెడ్డిపల్లి రైల్వే స్టేషన్ వద్ద రాగానే 108 అంబులెన్స్ వారు పరిశీలించి అప్పటికే మల్లేశం మృతి చెందినట్లు నిర్ధారించారు. సమాచారాన్ని రైల్వే అధికారులకు తెలియజేశారు. ఫార్మాలిటీస్ అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులు స్వగ్రామానికి తేసుకెళ్లనున్నటుతెలిపారు.



పాఠశాల మౌలిక వసతుల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ- యాదగిరిగుట్ట రూరల్
యాదగిరిగుట్ట మండలంలోని మాసాయిపేట గ్రామంలో మన ఊరు మనబడి పథకం కింద పాఠశాల మౌలిక వసతుల పనుల కోసం రూ.10,78,690తో మంగళవారం ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ తోటకూరి అనురాధ బీరయ్య, సర్పంచులు వంటేరు సువర్ణ ఇంద్రసేనారెడ్డి, బీర్ల శంకర్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

నేటి నుండి 3 వరకు అంగన్వాడీల రాష్ట్రవ్యాప్త సమ్మె

- నేడు ప్రాజెక్ట్ కేంద్రాల్లో ర్యాలీలు
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి

నవతెలంగాణ - బీబీనగర్
అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోసం నేటి నుండి 3 వరకు జరిగే రాష్ట్రవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి అంగన్వాడీలకు పిలుపునిచ్చారు. మంగళవారం బీబీనగర్‌లో జరిగిన బీబీనగర్ సెక్టార్ మీటింగ్ లో చంద్రారెడ్డి పాల్గొని అంగన్‌వాడీటీచర్స్ తో కలిసి సమ్మెకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 4 లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని, ఐసిడిఎస్ కు కేంద్రం బడ్జెట్ పెంచాలని, నూతన జాతీయ విద్యావిధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలో గ్రాట్యుటి చట్టాన్ని అమలు చేయాలన్నారు. జీఓ నెం



14, 19, 8 లను వెంటనే సవరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల జిల్లా కమిటి సభ్యులు గాడి శ్రీనివాస్, బండారు శ్రీరాములు, నాయకులు తాంద్ర సుశీల, వర్కల ధనలక్ష్మి, కట్ట భాగ్యలక్ష్మి, ఊట్కూరి హేమలత, మక్తాల మనోహర, కవిత, సునిత, హైమవతి, విజయలక్ష్మి, శోభ, ధనలక్ష్మి, సరస్వతి, వసంత పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

నవ తెలంగాణ- వలిగొండ రూరల్
మండలంలోని మునగాల, తుర్కపల్లి గ్రామానికి చెందిన మాసంపల్లి సత్యనారాయణ కు సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ.36 వేల చెక్కును బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి మంగళవారం బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ ఉపాధ్యక్షులు బట్టు సాయి, ఎం తుర్కపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు బెల్లి నరసింహ, ప్రధాన కార్యదర్శి ధనిరేకుల లింగయ్య, గ్రామశాఖ ఉపాధ్యక్షుడు బట్టు బిక్షం, బట్టు నవీన్, సల్ల మల్లయ్య, బట్టు లచ్చయ్య, మర్రి గోపాల్, యాదయ్య పారుపల్లి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.



పట్టాలి ఇచ్చిన వారికి ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ధర్నా

నవ తెలంగాణ- భువనగిరి రూరల్
భువనగిరిలో గతంలో ఇంటి స్థలాలకు పట్టాలిచ్చిన వారికి ఇండ్లస్థలాలు ఇవ్వాలని కోరుతూ మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట మున్సిపల్ మాజీ చైర్మెన్ కొలుపుల కమలాకర్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2005 సంవత్సరంలో సర్వేనెంబర్ 700 లో 127 మందికి ఇంటి స్థలాలు పట్టా సర్టిఫికెట్ ఇచ్చినట్లు, జులై 18, 2009 హుస్సేనాబాద్ లోని సర్వే నెంబర్ 107 లో 489 మందికి ఇంటి స్థలాల పట్టాలను ఇచ్చారని అన్నారు. గతంలో ఇచ్చిన స్థలాలను భీష్మెంటును నేలమట్టం చేసి ఇతరులకు ఇవ్వడం సమంజసం కాదన్నారు. నిరుపేదలకు పట్టాలు పొందిన వారికి వెంటనే ఇండ్ల స్థలాలు కేటాయించాలని లేని యెడల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బిసుకుంట్ల జహంగీర్, ఆకుల యాదగిరి, చింతకాయల ఉపేందర్, కొమురయ్య, సత్యనారాయణ, బాలమణి, శోభ, మంజుల , నిర్మల, కృష్ణవేణి, ఇందిరా, బాలరాజు, నాగమణి, బిక్షపతి లు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానం పెరుగుదలకు విజ్ఞాన ప్రదర్శనలకు దోహదం

- స్థానిక సీఐ చింత మోతిరామ్
- ఘనంగా నేషనల్ సైన్స్‌డే

నవతెలంగాణ- రామన్నపేట
విజ్ఞాన ప్రదర్శనలు విద్యార్థులలో ఆలోచన నైపుణ్యాలను, సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించడానికి దోహదపడుతాయని సీఐ చింత మోతిరామ్, స్థానిక సర్పంచ్ గోదాసు శిరీష పృథ్వీరాజ్ అన్నారు. మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్లో మంగళవారం నేషనల్ సైన్స్ డే ను పురస్కరించుకొని విద్యార్థులు సైన్స్ ఫెయిర్ ను ఘనంగా నిర్వహించారు. మోతి రావు సైన్స్ ఫెయిర్ ను ప్రారంభించగా గోదాసు శిరీష పృథ్విరాజ్ జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నేటి విద్యార్థులలో చదువుతో పాటు సాంకేతిక విజ్ఞానాన్ని పెంపొందించే దిశగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కృషి చేయాలని వారు సూచించారు. అంతకుముందు పర్యావరణ, వైద్య, అంతరిక్ష, రవాణా తదితర అంశాలపై విద్యార్థులు రూపొందించిన ప్రదర్శనలను వారు తిలకించి విద్యార్థులను, వారికి సహకరించిన ఉపాధ్యాయులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ జె. వి. ఎన్. ఎస్ మణి, ఉపాధ్యాయులు మురళీ, రషీద్, నరేష్, శ్యామ్, మహాలక్ష్మీ, అస్మా, సుమయా, పూనమ్, నిర్మల, కరుణ, లక్ష్మిదేవి, జానకి తదితరులు పాల్గొన్నారు.

సైన్సులో ద్వారా వస్తున్న ఆవిష్కరణలు ప్రపంచగతిని మార్చేశాయని, సైన్సు మూలంగానే ప్రజల జీవితంలో అభివృద్ధిసాధ్యమైందని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు డా.బెల్లి యాదయ్య అన్నారు. జాతీయ సైన్సు దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలవిజ్ఞాన శాస్త్రాల విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం ప్రధానచార్యులు డాక్టర్ పెళ్లి యాదయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో అభివృద్ధి చెందిన సమాజాలు రాకెట్ యుగం వైపునకు దూసుకుపోతుంటే, వెనుకబడిన సమాజాలు మూఢనమ్మకాల వెనకాల ఇంకా పరుగులు పెడుతున్నారని, విద్యావంతులు, అధ్యాపకులు, విద్యార్థులు సైన్సు వ్యాప్తికి కృషిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. విద్యార్థులకు ఆవిష్కరణల పట్ల ఆసక్తిని పెంపొందించే



బాధ్యత సైన్సు అధ్యాపకులు తీసుకోవాలనిన్నారు. అంతకుముందు సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస రెడ్డి, రసాయన శాస్త్ర సహాయాచార్యులు డా.బాలనర్సింహ, ఆంగ్ల సహాయాచార్యులు మక్లా, విద్యార్థి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : విద్యార్థులు సైన్స్, టెక్నాలజీ పట్ల ఆసక్తిని పెంచుకోవాలని, సైన్స్ మేళాతో విద్యార్థులకు ఎంతో అవగాహన పెరుగుతుందని ఇండియన్ రెడ్ క్రాస్ యాదాద్రి జిల్లా చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మీ నర్సింహారెడ్డి అన్నారు. మోత్కూరు ఉన్నత పాఠశాలలో రెండు రోజుల పాటు నిర్వహించే సైన్స్ మేళాను మంగళవారం హెచ్‌ఎం టి.అంజయ్య సీవీ.రామన్ చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి వెలిగించి ప్రారంభించగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే సైన్స్, టెక్నాలజీపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు.ఈకార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా బాధ్యులు ఎస్.భాస్కరాచారి, టీచర్లు ఇ.రాంప్రసాద్,బి.దుర్గాప్రసాద్, రాంరెడ్డి, వెంకటాచారి, సుధీర్ కుమార్, లలితకుమార్, కవిత, సైదులు, వెంకన్న,అచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి : జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల బీచ్ మహల్ నందు సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా



నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రోటరీ క్లబ్ అధ్యక్షులు బండారు శ్రీనివాసరావు జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు కాచరాజు జయప్రకాష్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.భాస్కర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సొంతంగా తయారుచేసిన పలు ప్రాజెక్టులను వారు తిలకించారు. ప్రదర్శనలో ఏర్పాటు చేయబడిన వాటిలో ఉత్తమమైన వాటిగా జెసిబి ప్రాజెక్ట్ టెస్లా ప్రాజెక్ట్ ఫైర్ అలారం ప్రాజెక్టులను గుర్తించి విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈ మినీ సైన్స్ ప్రదర్శన వెనక ఉన్న సైన్స్ టీచర్లు అయినా, దుద్యాల రామచంద్రం, జక్కిడి వెంకట్ రెడ్డి కృషిని అభినందిస్తూ వారికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు సిహెచ్ సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

వలిగొండ: మండల కేంద్రంలోని స్థానిక మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మంగళవారం నేషనల్ సైన్స్ డే విజ్ఞాన్ 2023 జాతీయ సైన్స్ డే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తమ సైన్స్ ఎగ్జిబిషన్ ప్రదర్శించారు తల్లిదండ్రులు విద్యార్థులు రకరకాల ఆసక్తికర అంశాలను తొలగించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ మేడం మధులత, పాఠశాల డైరెక్టర్ కొండూరు బాలరాజు, ప్రధానోపాధ్యాయులు థామస్ అబ్రహం, అను జరీన్ ,మను, తదితరులు పాల్గొన్నారు.



గిరిజన బిడ్డ ప్రీతి మరణం బాధాకరం

నవతెలంగాణ- ఆలేరురూరల్/ఆలేరుటౌన్
ర్యాగింగ్ భూతానికి బలైన గిరిజన ఆడబిడ్డ డాక్టర్ ధరావతు ప్రీతి మరణం చాలా బాధాకరం ఆమె మరణానికి కారణమైన సైకో సైఫును వెంటనే ఉరితీయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర రాజు అన్నారు. సోమవారం రాత్రి ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రీతి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పల్లె సంతోష్ ,నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కర్రె అజయ్ ,యూత్ పార్లమెంటు జనరల్ సెక్రెటరీ శివ శంకర్, కొలనుపాక కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చాడ రాజు, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఇమ్రాన్ ఖాన్, నాయకులు ఆంజనేయులు, రమేష్ ,శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్: వైద్య విద్యార్థిని ప్రీతి మరణానికి నిరసనగా బస్టాండ్ చౌరస్తా ఆవరణలో ఎస్ఎస్ఈఐ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. . బాధిత కుటుంబానికి 50 లక్షల ఎక్స్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కలకుంట్ల లోకేష్ , జూకంటి సంపత్, సుంకర విక్రమ్ , జావేద్, కాసుల భాస్కర్, మక్బుద్,భీమ గాని ప్రభు, సాయికుమార్ ,బాబా, శ్రీనివాస్ గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ వర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

నవతెలంగాణ-మోత్కూరు
గ్రామపంచాయతీ వర్కర్లకు నెలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని గ్రామపంచాయతీ వర్కర్ల సంఘం మోత్కూరు, అడ్డగూడూరు మండలాల అధ్యక్షులు సూరారం నాగయ్య, బాలెంల మల్లయ్య డిమాండ్ చేశారు. తమ సమస్యల పరిష్కారం కోసం ఛలో ఇందిరాపార్కు కార్యక్రమంలో భాగంగా మోత్కూరు, అడ్డగూడూరు మండలాల పంచాయతీ కార్మికులు మంగళవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేసి చలో ఇందిరాపార్కు కార్యక్రమానికి తరలివెళ్లారు. తరలి వెళ్లిన వారిలో మండల ప్రధానకార్యదర్శి సూరారం భాస్కర్, మరిపెల్లి కృష్ణ, పి.బంగారి, పి.సైదులు, ఆర్.నవీన్, సిహెచ్.పరశు రాములు, ఎస్.కె.లతీఫ్,జె.మల్లేష్, ఎస్ కె.సాజిద్, మందుల అంజయ్య, భిక్షం, అయిలయ్య అయోధ్య సోమయ్య,73 మంది కార్మికులు ఉన్నారు.

వాహనాల తనిఖీ

నవతెలంగాణ -తుర్కపల్లి
మండలంలో ఆర్టీఓ అధికారులు తనిఖీలు నిర్వహించారు.అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో తుర్కపల్లి మండలంలోని పలు గ్రామాలలో తనిఖీలు నిర్వహించగా తొమ్మిది వాహనాలను పలు కారణాలతో తొమ్మిది వాహనాలు సీజ్ చేసినట్లు తెలిపారు..యదాద్రి జిల్లా లో 6వేలకు పైగా వాహనాలు టాక్స్ చెల్లించకుండ తిరుగుతున్నాయని అన్నారు.పెండింగ్ టాక్స్,ఫిట్నెస్ లేకపోవడం,ఇన్సూరెన్స్ అన్ని సరిగ్గా ఉండాలని ఈ తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు.



ఉచిత వాటర్ బాటిల్స్ పంపిణీ

నవతెలంగాణ- యాదగిరిగుట్ట
యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామివారి కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులకు దప్పిక సమస్య తీర్చడానికి హైదరాబాద్‌కు చెందిన ప్రగతి రిసార్ట్స్, రెమిడి హాస్పిటల్ ల సహకారంతో ఉచిత వాటర్ బాటిల్ పంపిణీ కార్యక్రమంనిర్వహించారు.. ఈ కార్యక్రమాన్ని యాదాద్రి దేవస్థాన మాజీ ధర్మకర్త, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పిలిమిల్లి శ్రీధర్ గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పచ్చిమట్ల మనోజ్ గౌడ్, ముక్కెర్ల సతీష్ యాదవ్, గడ్డమీది రాజాలు గౌడ్, గుండ్ల పెల్లి లింగం గౌడ్, బుడుగే సత్తయ్య గౌడ్, కైరం కొండ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



ఉత్తమ ఫలితాలు సాధించిన సాయి కృప కళాశాల

నవతెలంగాణ - భువనగిరి
మహాత్మా గాంధీ యూనివర్సిటీ ప్రకటించిన డిగ్రీ ఫలితాలలో పట్టణంలోని శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల మరోసారి ప్రభంజనం సృష్టించింది. ఐదవ సెమిస్టర్ ఫలితాలలో ఉత్తమ ఫలితాలు ఎంపీసీఎస్ విభాగం నుంచి జే .నందిని బీజెడ్‌సి విభాగంలో జి. సుస్మిత బీకాం విభాగంలో డి. శిరీష సిహెచ్ .గౌతమి పి .అఖిల బిఏ విభాగం నుంచి జిన్న మాధవి ఈ. నాగరాణి ఏడవ సెమిస్టర్ ఫలితాలలో మంచి ఫలితాలు సాధించారు. సైన్స్ విభాగంలో పి. రవళి, డి. రమ్య ,కామర్స్ విభాగంలో బి .స్వాతి, జి. మానస. ఆర్ట్స్ విభాగం నుంచి బి.పూజ, బి.సంధ్య, వి.శిరీష వీరు యూనివర్సిటీ స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించినందుకు శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కాలేజ్ చైర్మన్ శ్రీ దరిపల్లి నవీన్ కుమార్ అభినందించారు. మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. అనంతరం శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సెమిస్టర్ ఫలితాలలో అత్యధిక ర్యాంకులు సాధించాలన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్, కరస్పాండెంట్ ప్రవీణ్ కుమార్ బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ ఎండి యాకుబ్ బాబా, వైస్ ప్రిన్సిపాల్ రాము, కామర్స్ అధ్యాపకులు కొలను శ్రావణ్ కుమార్ రెడ్డి, జి మహేందర్ పాల్గొన్నారు.

మున్సిపల్ కౌన్సిల్ సమావేశం బహిష్కరణ

- చైర్మెన్ భర్త ఒంటెద్దు పోకడలపై ఆగ్రహం
- వైస్‌చైర్మెన్‌తో సహా కౌన్సిల్ కు రాని ఐదుగురు బీఆర్ఎస్ కౌన్సిలర్లు
- కమిషనర్ కు వినతిపత్రం అందజేసి కాంగ్రెస్ కౌన్సిలర్ల బహిష్కరణ
- చైర్మెన్‌పై అవిశ్వాసం దిశగా కౌన్సిలర్ల కార్యాచరణ..?
- నిజమైన నవ తెలంగాణ కథనం

నవతెలంగాణ-మోత్కూరు
మోత్కూరు మున్సిపల్ కౌన్సిల్ సమావేశాన్ని బీఆర్ఎస్, కాంగ్రెస్ కౌన్సిలర్లు బహిష్కరించారు. మున్సిపల్ చైర్మెన్ తీపిరెడ్డి సావిత్రి భర్త మేఘారెడ్డి ఒంటెద్దు పోకడలు, వ్యవహార శైలిపై తీవ్ర అసంతృప్తి, ఆగ్రహంతో ఉన్న కౌన్సిలర్లు మంగళవారం నిర్వహించిన కౌన్సిల్ సమావేశానికి హాజరు కాకుండా బహిష్కరించారు. చైర్మెన్‌తో సహా బీఆర్ఎస్ కౌన్సిలర్లు 9 మంది, కాంగ్రెస్ కౌన్సిలర్లు ముగ్గురు ఉండగా చైర్మెన్ సావిత్రి అధ్యక్షతన జరిగిన సమావేశానికి బీఆర్ఎస్ 6వ వార్డు కౌన్సిలర్ వనం స్వామి, 10వ వార్డు కౌన్సిలర్ బొడ్డుపల్లి కల్యాణ్ చక్రవర్తి, 12వ వార్డు కౌన్సిలర్ కూరెళ్ల కుమారస్వామి, కోఆప్షన్ సభ్యులు గనగాని నర్సింహ, ఎండి.నబీ మాత్రమే హాజరు కాగా, బీఆర్ఎస్ వైస్ చైర్మన్, 8వ వార్డు కౌన్సిలర్ బొల్లెపల్లి వెంకటయ్య 1వ వార్డు కౌన్సిలర్ పురుగుల వెంకన్న, 4వ వార్డు కౌన్సిలర్ లెంకల సుజాత, 5వ వార్డు కౌన్సిలర్ మలిపెద్ది రజిత, 9వ వార్డు కౌన్సిలర్ దబ్బెటి విజయ సమావేశానికి రాకుండా బహిష్కరించారు. మరో ఇద్దరు కోఆప్షన్ మెంబర్లు పోలినేని ఆనందమ్మ, ఎండి. షాహీన్ సుల్తానా కూడా సమావేశానికిహాజరుకా లేదు. చైర్మెన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కుక్కలు, కోతుల బెడదను నివారించాలని, డివైడర్ పనులు జరుగుతున్నందున రోడ్డుపై మట్టిని తొలగించాలని, మున్సిపాలిటీ పరిధి ప్రారంభంలో స్వాగత బోర్డులు ఏర్పాటు చేయాలని, డివైడర్లో ప్రచార ప్రకటన బోర్డులు ఏర్పాటు చేయాలని తీర్మానించారు. సమావేశాన్ని బహిష్కరించిన బీఆర్ఎస్ కౌన్సిలర్లు యాదగిరిగుట్ట దర్శనానికి వెళ్లినట్లు తెలిసింది.



కమిషనర్ కు వినతిపత్రం అందజేసి కాంగ్రెస్ కౌన్సిలర్ల బహిష్కరణ

ఇక కాంగ్రెస్ ముగ్గురు కౌన్సిలర్లు 2వ వార్డు కౌన్సిలర్ కారుపోతుల శిరీష, 4వ వార్డు కౌన్సిలర్ ఎర్రవెల్లి మల్లమ్మ, 11వ వార్డు కౌన్సిలర్ గుర్రం కవిత జమా, ఖర్చుల వివరాలు చెప్పాలని, తమ వార్డుల్లో అభివృద్ధి పనులకు నిధులు ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్‌కు వినతిపత్రం అందజేసి సమావేశం బహిష్కరించారు. అంచనా బడ్జెట్ తయారు చేయడంలో కౌన్సిలర్లతో చర్చించి నిర్ణయాలు తీసుకోవాలని, గత సమావేశాల్లో చేసిన తీర్మానాలు, నిధుల ఖర్చుల వివరాలను సభ్యులకు అందజేయాలని, కూరగాయల మార్కెట్ స్థలం అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని, కస్తూర్బా పాఠశాల వద్ద ఉన్న మినీ స్టేడియం స్థలాన్ని కాపాడి అక్కడే మినీ స్టేడియం నిర్మించాలని, ప్రభుత్వ జూనియర్ కాలేజీ కోసం సీక్రెట్ హార్ట్ స్కూల్ వెనకాల ఉన్న స్థలాన్ని కాపాడాలని, మోత్కూరు పాత ఊరు ప్రాధాన్యాన్ని కాపాడేలా మున్సిపల్ కార్యాలయాన్ని అక్కడి నుంచి తరలించకుండా నూతన భవనం అక్కడే నిర్మించాలని, చెరువు కట్ట వద్ద అసంపూర్తిగా ఉన్న పోతన కళాభవన్ స్థలంలో పార్క్ ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో కోరారు. ప్రతిపక్ష కౌన్సిలర్లుగా తమను లెక్క చేయడం లేదని కాంగ్రెస్ కౌన్సిలర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

చైర్మెన్‌పై అవిశ్వాసం దిశగా కౌన్సిలర్ల కార్యాచరణ..?

చైర్మెన్ భర్త మేఘారెడ్డి అంతా తానే అన్నట్టుగా వ్యవహరిస్తుండటం, కౌన్సిలర్లను లెక్క చేయకుండా చులకన భావంతో అవమానిస్తుండటం, తమ వార్డుల్లో అభివృద్ధి పనులు జరగకుండా బిల్లుల ఆమోదం కోసమే ఛాయ్, బిస్కెట్ సమావేశాల్లా కౌన్సిల్ సమావేశాలను మార్చారని గత కొంతకాలంగా చైర్మన్ భర్త, కౌన్సిలర్ల మధ్య ముసలం మొదలైంది. చైర్మెన్ భర్తపై నివురుగప్పిన నిప్పులా ఉన్న అసంతృప్తి మంగళవారం జరిగిన కౌన్సిల్ సమావేశాన్ని కౌన్సిలర్లు బహిష్కరించడంతో బహిర్గతమైంది. ఫిబ్రవరి 17న సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ ఆధ్వర్యంలో స్థానిక ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఆవరణలో నిర్వహించగా చైర్మెన్‌తో పాటు పార్టీ శ్రేణులు ముందుగా రాగా చాలా సేపటి తర్వాత అసంతృప్త కౌన్సిలర్లంతా ఒకచోట కలుసుకుని కలిసి వెళ్లారు. చైర్మెన్ భర్త వెంట ఉన్న మరో ఇద్దరు కౌన్సిలర్లు కూడా అసంతృప్తితో ఉన్న కౌన్సిలర్లతో టచ్ లో ఉన్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. చైర్మెన్‌పై అవిశ్వాసం పెట్టడానికి ఐదుగురు బీఆర్ఎస్ కౌన్సిలర్లు ముగ్గురు కాంగ్రెస్ కౌన్సిలర్ల మద్దతు కోరనున్నట్టు సమాచారం.చైర్మెన్‌పై అవిశ్వాసం పెట్టే దిశగా కౌన్సిలర్లు కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్టు తెలుస్తోంది.

నిజమైన నవ తెలంగాణ కథనం

చైర్మెన్ భర్త ఒంటెద్దు పోకడలపై కౌన్సిలర్లలో నెలకొన్న అసంతృప్తి తాజా వ్యవహారంతో 'నవ తెలంగాణ' కథనం నిజమైంది. మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రి భర్త మేఘారెడ్డి వ్యవహార శైలిపై బీఆర్ఎస్ కౌన్సిలర్లలో నెలకొన్న అసంతృప్తిని 'నవ తెలంగాణ' ఫిబ్రవరి 1న ' మున్సిపల్ చైర్మెన్ భర్త వర్సెస్ కౌన్సిలర్లు' అన్న శీర్షికన వెలుగులోకి తెచ్చింది. ఈ కథనాన్ని చైర్మెన్ భర్త గాని, కౌన్సిలర్లు గాని ఖండించలేదు. చైర్మన్ భర్త మేఘారెడ్డి వైస్ చైర్మెన్‌తో సహా కౌన్సిలర్లకు ఫోన్లు చేసినా స్పందించకుండా ఉన్నదే రాశారు. కదా అనికౌన్సిలర్లు తమ సన్నిహితుల వద్ద వ్యాఖ్యానించడం గమనార్హం. ఈ కథనాన్ని జీర్ణించుకోలేని చైర్మెన్ భర్త నలుగురు వ్యక్తులను నవ తెలంగాణ రిపోర్టర్ యాదగిరి యాదవ్ ఇంటి మీదకు పంపి దాడి చేయించి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టించారు. ప్రస్తుతం బీఆర్ఎస్ అసంతృప్త కౌన్సిలర్లు తిరుగు బావుటా ఎగురవేసి చైర్మెన్‌పై అవిశ్వాసం పెట్టేందుకు సిద్ధమవుతున్నట్టు తెలుస్తోంది.



రాష్ట్రాభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యం

నవతెలంగాణ- ఆలేరురూరల్
రాష్ట్రాభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యపడుతుందని అందుకు కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి గ్రామానికి చేరవేసే విధంగా సీఎం చూస్తున్నాడని సర్పంచ్ వంగల శ్రీశైలం అన్నారు. మంగళవారం ఆలేరు మండలంలోని తూర్పు గూడెం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలించి ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలోని 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పల్లె దావకాన డాక్టర్ సుప్రియ, భరత్ ,ఏఎన్ఎం లు కవిత రెడ్డి శ్రీలత, పంచాయతీ కార్యదర్శి ఇందిర, ఆశ వర్కర్లు షీలా, సరిత, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొలనుపాకలో పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ- ఆలేరు రూరల్
ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో అంతర్జాతీయ శ్రామిక మహిళ పోరాట దినోత్సవం జయప్రదం చేయాలని కోరుతూ ప్రగతి శీల మహిళా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం డివిజన్ కార్యదర్శి గడ్డం మంజుల , సభ్యులు కొంగరి యాదమ్మ ,మామిడాల లక్ష్మి ,జానమ్మ, ప్రియాంక ,బిందు ,సంతోష, లక్ష్మి, చిన్ని ,మంజుల, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

బియ్యం పంపిణీ

నవతెలంగాణ- రాజాపేట
మండల కేంద్రానికి చెందిన ఎర్రగోకుల పెద్ద లక్ష్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది వారి కుటుంబానికి స్వాతి చికెన్ సెంటర్ ప్రొప్రైటర్ నమిలేకేదారి గౌడ్ 50 కేజీల బియ్యం పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో జస్వంత్ నర్సయ్య ప్రవీణ్, రాజు, చిన్న రాజు ,మహేందర్ ,కర్ణాకర్, సత్తయ్య, చంద్రయ్య, ప్రశాంత్ నాగరాజు ప్రవీణ్ పాల్గొన్నారు.

పౌర హక్కులను కాపాడుకోవాలి

నవతెలంగాణ- రామన్నపేట
భారత రాజ్యాంగం కల్పించిన పౌర హక్కులను అందరు కలిసి కాపాడుకోవాలనిరెవిన్యూ ఇన్‌స్పెక్టర్ అక్కినేపల్లి నగేష్ కుమార్ అన్నారు. మంగళవారం మండలములోని కక్కిరేణి గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్లో పౌర హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో నెలకొని ఉన్న మూఢనమ్మకాలను దూరంగా ఉండాలన్నారు. అంటరానితనాన్ని విడనాడాలన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ కట్ట సుధాకర్, ఐకేపీ సీసీ బుంగ బాబు, సామజిక కార్యకర్త వేముల సైదులు, వి.ఆర్.ఎ చిల్ల సత్తయ్య, వార్డు సభ్యులు నల్ల గంగమ్మ యాదయ్య, రాములు, సాయి, గణేష్, మహేష్, సంతోష్, అండాలు, ఎల్లమ్మ పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

సైకో సైఫ్‌ను కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ-నేరేడుచర్ల

ఎంతో ఉజ్వల భవిష్యత్ ఉన్న మెడికల్ విద్యార్థి ప్రీతిని వేధించి ఆమె మృతికి కారణమైన సైకో సైఫ్‌ను కఠినంగా శిక్షించాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు సంకలమద్ది సత్యనారాయణరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడారు.సైకో చేష్టలకు బలైపోయిన ప్రీతి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాల్సింది పోయి హంతకున్ని కాపాడేందుకు ప్రయత్నం చేస్తుందన్నారు. ఆమె హత్యకు బాధ్యత వహించి హోంమినిస్టర్ రాజీనామా చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో టౌన్ ప్రధానకార్యదర్శి కొణతం నాగిరెడ్డి, ఉపాధ్యక్షులు ఉరిమల్ల రామ్మూర్తి, కోశాధికారి రాచకొండ శ్రీను, కిసాన్‌మోర్చా అధ్యక్షులు తాళ్ల నరేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు తాటికొండ పరమేశ్వర్‌రెడ్డి, కార్యదర్శి చింతకుంట్ల రాజేష్‌రెడ్డి, బూతు అధ్యక్షులు కాల్వసైదులు, ఎడవల్లి సైదిరెడ్డి,కడియం సతీష్, గడ్డం సతీష్‌రెడ్డి, దేవిరెడ్డినాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-చివ్వెంల

మిర్యాలగూడలో జరగనున్న తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భానోతు రాజేందర్‌నాయక్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బచ్చలకూరి రామ్‌చరణ్ అన్నారు.మంగళవారం మండలపరిధిలోని మున్యా నాయక్‌తండాలో చలో మిర్యాలగూడ తెలంగాణ గిరిజన సంఘం పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మహేష్, శ్రీను,నాగమ్మ, శారద, మనోహర్, నాగరాజు, బాల తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకులు సామమీనారెడ్డి మృతి

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

మండలపరిధిలోని పాతసూర్యాపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు సామ మీనారెడ్డి (70)అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు.5దశబ్దాలుగా పార్టీలో ఎన్నో పదవులు చేపట్టారు.మీనారెడ్డి అంత్యక్రియల్లో మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి పటేల్ రమేశ్‌రెడ్డి హాజరయ్యారు.మీనారెడ్డి అంత్యక్రియలకు దామోదర్‌రెడ్డి పాడే మోశారు.మృతునికి భార్య, కూతురు ఉన్నారు.ఈ కార్యక్రమంలో మండలఅధ్యక్షులు కందాల వెంకట్‌రెడ్డి,సామమల్లారెడ్డి,తంగెళ్ల కర్నాకర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, సర్పంచ్ పన్నాల అలివేలు సంజీవరెడ్డి, ముస్కు రామచంద్రారెడ్డి, జమాండ్ల సత్యనారాయణరెడ్డి, సత్తిరెడ్డి, వెంకన్న, పాండునాయక్, సిగ శ్రీనివాస్, అరెంపులరాజు పాల్గొన్నారు.

టైలరింగ్ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

టైలరింగ్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సంక్షేమ పథకాలు అందించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఎం.ముత్యాలు, ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సూర్య ప్రకాష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం పట్టణంలో ఓనర్స్ అసోసియేషన్,వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టైలర్స్ డే నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఓనర్స్ అసోసియేషన్ కార్యదర్శి షేక్ అల్లాబక్షు, షేక్ చాంద్‌పాషా, యూనియన్ అధ్యక్షులు షేక్ జానీ, షేక్ పాషా, పుల్లాచారి, జానిమియా, నర్సారావు, తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌ఫామ్ పంటపై ప్రత్యేక అవగాహన

నవతెలంగాణ-అర్వపల్లి

మండల పరిధిలోని తిమ్మాపురంలో రైతు వేదిక కార్యాలయంలో వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో మంగళవారంఆయిల్ ఫామ్ పంట పంటలపై ప్రత్యేక అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి శశిధర్‌రెడ్డి స్రవంతిలు మాట్లాడుతూప్రభుత్వం ఆయిల్ ఫామ్ పంట సాగు పై ప్రత్యేక దృష్టిని సారించి, వివిధ రకాల సబ్సిడీలను రాయితీలను అందిస్తుందన్నారు.ఒక మొక్క కేవలం 20 రూపాయల చొప్పున రైతులకు అందిస్తామన్నారు.అంతర పంటల సాగు,ఎరువుల నిమిత్తం ఎకరానికి రూ.4200 చొప్పున నాలుగేండ్ల పాటు ప్రత్యక్ష నగదు బదిలీ ద్వారా రైతుల ఖాతాల్లో జమ చేయబడతాయన్నారు.బిందు సేద్య పథకం ద్వారా అర్హులైన రైతులకు 80 శాతం నుండి 100శాతం రాయితీపై విలువైన బిందుసేద్య పరికరాలను అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సత్యం, రైతులు, ఆయిల్‌ఫామ్ అధికారులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యసేవలందించడమే ప్రభుత్వ లక్ష్యం

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

అన్ని రకాల వైద్య సేవలు పేద ప్రజలకు అందించడమే ప్రభుత్వధ్యేయమని ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి,జెడ్పీటీసీ జీడిభిక్షం అన్నారు.మంగళవారం మండలపరిధిలోని కేటీఅన్నారం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు.18 ఏండ్లు నిండిన ప్రతిఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు.మానవ దేహంలో నయనం ప్రధానమన్నారు.తెలంగాణలో అమలవుతున్న కంటి వెలుగు కార్యక్రమం దేశానికి ఆదర్శం అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రీనివాస నాయుడు, గ్రామ సర్పంచ్ అలివేలు భీమ్‌రెడ్డి,ఎంపీటీసీ నాగమ్మ సైదులు, ఉపసర్పంచ్ దశరథ, గ్రామ మాజీ సర్పంచులు వెంకట్‌రెడ్డి, కో ఆప్షన్స్ సభ్యులు గాలిబు, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, గ్రామ కార్యదర్శి విజయ కుమారి, వార్డు సభ్యులు శైలజ, వెంకటరమణ, లక్ష్మమ్మ అంజయ్య, వీరారెడ్డి, కావేరి గ్రామ శాఖ అధ్యక్షులు జానయ్య %దీక్షూ% పార్టీ జిల్లా నాయకులు శ్రీనివాసరెడ్డి,ప్రకాష్,డాక్టర్ స్రవంతి,డాక్టర్ విజయ, ఏఎన్ఎం ఉపేంద్ర,ఆశావర్కర్లు, శైలజ, అంగన్వాడీ టీచర్లు కళావతి, ఫీల్డ్ అసిస్టెంట్ సురేష తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేటను అభివృద్ధిలో ఆదర్శంగా చేసిన మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



సూర్యాపేటను అభివృద్ధి పథంలో నడిపిస్తూ తెలంగాణ రాష్ట్రానికే తలమానికం చేసిన ఘనత రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డికే దక్కుతుందని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రాపర్తి శ్రీనివాస్ గౌడ్ అన్నారు.సోమవారం స్థానిక ఎస్ఆర్ఎన్ ఫంక్షన్‌హాల్లో ఆయన విలేకర్లతో మాట్లాడారు.బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడుగా కొనసాగుతున్న తాను ఆ పార్టీకి, జిల్లా ఉపాధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు.పదేండ్లకాలంలో సూర్యాపేట జిల్లాతో పాటు ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి అభివృద్ధికి ఆకర్షితుడినై త్వరలో బీఆర్ఎస్‌లో చేరుతున్నట్టు ప్రకటించారు.సూర్యాపేట నియోజకవర్గం చరిత్రలో సూర్యాపేటను అభివృద్ధి చేసిన నాయకుడు జగదీశ్‌రెడ్డి మాత్రమేనన్నారు.కండ్లకు కనబడుతున్న అభివృద్ధిని కాదన లేమని మూసి మురికి కూపం నుండి విముక్తి కల్పించి, స్వచ్ఛమైన కృష్ణ జలాలను అందించిన ఘనత మంత్రిదే అన్నారు.ప్రతి మండలంలో చివరి ఆయకట్టు వరకు గోదావరి జలాలతో సాగునీరు అందించి సస్యశ్యామలం చేస్తున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గం లో ఎంతోమంది శాసనసభ్యులు పనిచేసిన కూడా కనీసం ప్రభుత్వ డిగ్రీ కళాశాల తేలేక పోయారన్నారు.కానీ మంత్రి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఎవరూ ఊహించని విధంగా మెడికల్ కాలేజీని తీసుకొచ్చారని చెప్పారు. అసాంఘిక కార్యకలాపాలకు నిలయమైన సద్దల చెరువు, పుల్లారెడ్డి చెరువులను ఆహ్లాదకరమైన పర్యాటక ప్రాంతాలుగా మినీ ట్యాంక్‌బండ్లుగా తీర్చిదిద్దారని పేర్కొన్నారు.ఓట్ల కోసం సీట్ల కోసం తాపత్రయ పడకుండా ప్రజల సౌకర్యమే ముఖ్యమని రోడ్లు వెడల్పు చేసి అభివృద్ధికి బాటలు వేశారన్నారు.ఈ సమావేశంలో బీజేపీ 29వ వార్డు అధ్యక్షుడు రాపర్తి రాము, 28వ వార్డు మాజీ కౌన్సిలర్ అభ్యర్థి రాపర్తి రమేష్, బీజేపీ యువమోర్చా పట్టణ ఉపాధ్యక్షుడు కక్కిరేణి ఆనంద్, పట్టణ నాయకులు రాపర్తి మహేష్, కక్కిరేణి శివకుమార్, రాపర్తి సంజయ్, గుండగానికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పలువుర్ని పరామర్శించిన మంత్రి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ పుట్ట రేణుక భర్త పుట్ట శ్రీనివాస్, బీఆర్ఎస్ పొట్లపాడుఅధ్యక్షులు నారాయణ హిమాకర్‌రెడ్డి తండ్రి రాఘవరెడ్డి, ఎంపీటీసీ మేకపోతుల సైదమ్మ తల్లి ఇటీవల మరణించడంతో వారి, వారి స్వగృహాలకు వెళ్లి వారి కుటుంబాలను మంత్రి జగదీశ్‌రెడ్డి మంగళవారం పరామర్శించారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు బైరెడ్డి శ్రీనివాసరెడ్డి, రామినేని పుష్పావతికృష్ణయ్య, ఎంపీపీ నెమ్మాది భిక్షం, మండలఅధ్యక్షులు దొంగరి యుగంధర్, పీఏసీఎస్ చైర్మెన్లు వెన్న సీతారాంరెడ్డి, నాతాల జానకిరాంరెడ్డి, జిల్లా నాయకులు మామిడి అంజయ్య, ఎంపీటీసీ మామిడి రేవతిపరంధాములు, నాయకులు కొండజానకిరాములు, దంతాల వెంకటేశ్వర్లు, పొదిల నాగార్జున, కట్ల నాగార్జున, ముదిరెడ్డి రంగారెడ్డి, పాల్గొన్నారు.

గ్రంథావిష్కరణసభ

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని ఎస్‌వీ జూనియర్ కళాశాలలో గ్రంథావిష్కరణ సభ మంగళవారం నిర్వహించారు. క్షేమేంద్రమహాకవి సంస్కృతంలో వ్రాసిన సమయమాతృకా కావ్యాన్ని డా వడ్డేపల్లి శ్రీనివాసరావు తెలుగులో వేశ్యమాత పేరుతో అనువదించారు.ఎస్‌వీ విద్యాసంస్థల చైర్మెన్ సైదేశ్వరరావు అధ్యక్షత నిర్వహించిన కార్యక్రమంలో శ్రీ రామకవచం వేంకటేశ్వరులు గ్రంథాన్ని ఆవిష్కరించారు.మంత్రిప్రగడ భరతరావు గ్రంథపరిచయంచేస్తూ వేయిసం లనాటి కాశ్మీరసమాజం ఈపుస్తకంలో కళ్లకుకట్టినట్టు వర్ణింపబడినదని జాకవి అన్నారు.ఆత్మీయ అతిథి శ్రీకుర్రా జితేంద్రబాబు మాట్లాడుతూ క్షేమేంద్రుడు ప్రజాకవి అని వివరించారు.సంస్కృతకావ్యాన్ని తెనుగుచేసిన శ్రీనివాసరావుని వక్తలు అభినందించారు.ఈ కార్యక్రమం లో పి కృష్ణమూర్తి,యస్ యస్ రావు,అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులను చదువుతో పాటు ఆటపాటల్లో ప్రోత్సహించాలి

- సినీహీరో సుమన్

నవతెలంగాణ-హుజూర్‌నగర్

విద్యార్థులను పాఠశాల స్థాయి నుండి చదువుతోపాటు ఆట పాటలలో ప్రోత్సహించాలని సినిమా హీరో సుమన్ అన్నారు.మంగళవారం స్థానిక ఆర్కిడ్ పాఠశాలలో విద్యార్థులకు కరాటే అవార్డు సెరిమోనీ ప్రశంసాపత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటల వల్ల శారీరం దృఢత్వం కావడమే కాకుండా మానసిక ధైర్యం పెంపొందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చనరవి,వైస్‌చైర్మెన్ జక్కుల నాగేశ్వరరావు, పాఠశాల హెచ్‌డీఓ దొంతిరెడ్డి రామిరెడ్డి,ఇన్‌చార్జి ప్రసాద్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా టైలర్స్ డే వేడుకలు

నవతెలంగాణ-గరిడేపల్లి

మండలపరిధిలోని పోనుగోడు గ్రామములో విలియమ్స్ హావే జయంతి సందర్భంగా పోనుగోడు టైలర్స్ యూనియన్ అధ్యక్షకార్యదర్శులు రాపోలు లక్ష్మయ్య, రామరాజుల ఆధ్వర్యంలో టైలర్స్ డే వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించి, అనంతరం స్వీట్ల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవ అధ్యక్షులు షేక్ అబ్జల్, కోశాధికారి రామకృష్ణ, షేక్ బాలసైదులు, మేళ్లచెరువు సంధ్య, అరుణ, రమణ తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : కుట్టు మిషన్ ను కనిపెట్టి ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందికి ఉపాధి కల్పించిన విలియమ్స్‌హేవ్‌ను స్మరించుకుంటూ పట్టణంలో టైలర్స్ డేను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పట్టణ టైలర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కోలపూడి డేవిడ్ స్థానిక గాంధీపార్క్ వద్ద జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో టైలర్స్ అసోసియేషన్ జిల్లా నాయకులు ఎస్‌కె బాజీఉల్లా, టైలర్ సంఘం నాయకులు సత్యం, పర్వతం సతీష్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, వెంకన్న, రామకృష్ణ,సాగర్ కోటయ్య సోము రమేష్, రామారావు పాల్గొన్నారు.

సీసీరోడ్డు నిర్మాణపనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-అర్వపల్లి

మండలంలోని వెల్పుచర్ల,లోయపల్లి,నాణ్యాతండా గ్రామాలలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల కింద మంజూరైన సీసీరోడ్డునిర్మాణ పనులను ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీనర్సయ్యయాదవ్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు ఖమ్మంపాటి కర్ణాకర్ ,గాదరి శాంతమ్మ, భద్రయ్య, గుగులోతు మాణిక్యం, ఎంపీటీసీలు బొడ్డు భద్రమ్మ రామలింగయ్య,గంట సుమలత,ఉపసర్పంచులు, మండల కార్యదర్శి వల్లపు గంగయ్య, మార్కెట్ డైరెక్టర్ ఖమ్మంపాటి నరేష్, వార్డుసభ్యులు, జ్యోతి, కావ్య,భద్రమ్మ, గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాలు దేశానికే ఆదర్శం

నవతెలంగాణ-కోదాడరూరల్

కల్యాణలక్ష్మీ,షాదీముబారక్ పథకాలు దేశానికే ఆదర్శమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు.మంగళవారం మండలపరిధిలోని దొరకుంట గ్రామంలో బీఆర్ఎస్ ఇన్సూరెన్స్ చెక్కు,కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్దిదారులకు ఎమ్మెల్యే స్వయంగా ఇంటింటికి వెళ్లి అందజేశారు.అనంతరం రూ.10 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీడ్రెయిన్ నిర్మాణపనులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింత కవితరాధారెడ్డి, సొసైటీ చైర్మన్ ముత్తవరపు రమేష్, సర్పంచ్ ఆంధ్రజ్యోతి రవి, గ్రామ శాఖ అధ్యక్షులు వీరబాబు, బీఆర్ఎస్ నాయకులు కరుణాకర్, తుమ్మలపల్లి భాస్కర్,ఎంపీటీసీ క్రాంతి, కొండ్రు సురేషు, ఎస్కే జబ్బర్, జాల శీను, పత్తిపాక శీను,వెంకటయ్య, నాగరాజు,రాజమల్లు,యూసఫ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



సాంకేతిక పరిజ్ఞానంతోనే దేశాభివృద్ధి సాధ్యం

నవతెలంగాణ-తుంగతుర్తి

సాంకేతిక పరిజ్ఞానంతోనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని,ప్రతి విద్యార్థి ఒక శాస్త్రవేత్తగా ఎదిగి దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని మండల కేంద్రంలోని సాంఘికసంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ శ్యామలత అన్నారు.మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సివి రామన్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు.అంతర్జాతీయంగా సైన్స్‌కు ఉన్న ప్రాముఖ్యతను, విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు.విద్యార్థులు తయారుచేసిన భౌతిక రసాయన జీవశాస్త్రాలకు సంబంధించిన ప్రయోగాలు ప్రధాన ఆకర్షణీయంగా నిలిచాయన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ షేక్ హసీనా,స్రవంతి, రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

కొత్తతండాలో స్వపరిపాలన

ఆత్మకూరుఎస్ : మండలపరిధిలోని కొత్తతండా ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు.విద్యార్థులు అధికారులు ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధుల వేషధారణలో విధులు నిర్వహించారు. విద్యార్థులు గోపి, మనోజ్,దుర్గాప్రసాద్మే,ఘన, నవ్యశ్రీ,అనిత, వర్షిత పలువుర్ని ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గోపగాని సుధాకర్, నాగమణి పాల్గొన్నారు.

గ్రామాలభివృద్దే ధ్యేయం

నవతెలంగాణ -ఆలేరురూరల్

ఆలేరు నియోజకవర్గంలో ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలంటే ఆలేరు శాసనసభ్యురాలు ప్రభుత్వ విప్పు గొంగిడి సునీత మహేందర్ రెడ్డికే సాధ్యమని మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు పిక్క శ్రీనివాస్ అన్నారు .మంగళవారం మండలంలోని పటేల్ గూడెం గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ గతంలో పాలించిన ఎమ్మెల్యేలు గ్రామాలకు ఏమి చేయలేదని కేవలం రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్న ఘనత ఎమ్మెల్యే సునీతకే ఉందన్నారు. ఏ గ్రామంలో చూసినా సీసీ రోడ్లు ,అండర్ డ్రెయినేజీలు, ఇంటింటికి మిషన్ భగీరథ నీరు ఏ గ్రామంలో చూసినా వీధిలైట్ల సమస్య లేకుండా ఉండడం చూసి ప్రతి ఒక్కరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. అభివృద్ధిని చూసి ప్రతి గ్రామం నుండి బీఆర్ఎస్‌లోకి వలసలు వస్తున్నారన్నారు. మళ్లీ ఆలేరులో గెలిచేది ఎమ్మెల్యే సునీత అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు వెంటిక మధు,, పార్టీ సీనియర్ నాయకులు బండ జాంగిర్ ,ఆంజనేయులు, బాబు, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టైలర్లను ప్రభుత్వం ఆదుకోవాలి

నవతెలంగాణ- రామన్నపేట

రెండు పూటలా కడుపునిండా అన్నం దొరకకపోయినా టైలర్ వృత్తిని నమ్ముకుని జీవిస్తున్నామని ప్రభుత్వం టైలర్ లను ఆదుకోవాలని టైలర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు సంగిశెట్టి వేణు కుమార్ కోరారు. మంగళవారం నేషనల్ టైలర్స్ డే సందర్భంగా మండల కేంద్రంలో యూనియన్ జండాను ఎగరవేసి ఘనంగా టైలర్స్ డే నిర్వహించారు. హాస్పిటల్‌లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. దశాబ్దాల కాలంగా టైలర్ వృత్తిని నమ్ముకుని జీవనం సాగిస్తున్న సీనియర్ టైలర్లను ఘనంగా సన్మానించారు. మాజీ ఎంపీటీసీ, పీఏసీఎస్ డైరెక్టర్ కనేకంటి వెంకటేశ్వర చారి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టైలర్లు ఎండి ఇబ్రహీం (బాబు టైలర్) ఎండి నజీర్, మాదాసు నరసింహ, షబ్బీర్, పిట్టల శ్రీనివాస్, ఏలూరి రవి, చెరుకు సాయికుమార్, బిట్ల రమేష్, ఉపేందర్ కృష్ణ, కిషన్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-మోత్కూరు

మండలంలోని దత్తప్పగూడెం గ్రామ వార్డు సభ్యురాలు ముక్కెర్ల బుచ్చమ్మ భర్త యాదయ్యఅనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మెన్ బీఆర్ఎస్ యాదాద్రి జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి మంగళవారం యాదయ్య భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసినివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. యాదయ్య భౌతికకాయాన్ని ఎంపీటీసీ ఆకవరం లక్ష్మణాచారి సందర్శించి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.2 వేల ఆర్థిక సాయం అందజేశారు. మండలంలోని పాటిమట్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు ఎస్ కె.అజ్జిబాబు కూతురు వివాహం కోసం ఎంపీపీ రచ్చ కల్పనలక్ష్మీ నర్సింహారెడ్డి, జడ్పీటీసీ గోరుపల్లి శారదసంతోష్ రెడ్డి రూ.15 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎలుగు శోభసోమయ్య, మండల కోఆప్షన్ మెంబర్ సాజిద్ పాషా, ఉపసర్పంచ్ మాదాను జోజప్ప, పంచాయతీ కార్యదర్శి నర్సయ్య, వార్డు మెంబర్ గనగాని యాదగిరి, కట్కూర్ అంజిరెడ్డి,ఎలుగు గంగమల్లు, కొంపెల్లి రవి, గుండు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

వనరుల దోపిడీని అరికడ్తాం

నవతెలంగాణ - అడ్డగూడూరు

తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలో వనరులు దోపిడీని నివారించి స్థానికులకు ఇసుక సులువుగా అందేలా చర్యలు తీసుకుంటామని వైఎస్సార్ టీపీ నియోజకవర్గ అభ్యర్థి ఏపూరి సోమన్న అన్నారు. మంగళవారం చౌల్లరామారం గ్రామంలో వీలేకరులతో మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంలో ఇసుక మాఫియా కు అడ్డాగా మారింది స్థానికులకు ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తేనే వనరులు కాపాడుతారని అన్నారు. డబుల్ బెడ్రూం ఇండ్లు నిరుపయోగంగా మారి అసాంగిక కార్యకలాపాలకు అడ్డగా మారినాయి, మిషన్ భగీరథ నీళ్లు అందనేలేదు ఏపథకాలైనా అవినీతికి అడ్డాగా మారాయి అని అన్నారు. స్థానికుడనైన నన్ను వచ్చే ఎన్నికల్లో గెలిపిస్తే నియోజకవర్గంను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. తదనంతరం గూడెల్లి కిష్టయ్య పార్థివానికి నివాళులు అర్పించి అంతిమ యాత్ర లో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో తుంగతుర్తి మండల వైఎస్సార్ టిపి అధ్యక్షులు పరమేష్,ఎర్ర అనుదీప్ అడ్డగూడూరు మండల అధ్యక్షులు మందుల రాము, సోషల్ మీడియా ఇన్చార్జి ఊడుగు మల్లేష్,దిలీప్,ప్రశాంత్, ప్రేమ్,తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో వస్త్ర శిల్పుల పాత్ర మరువరానిది

నవతెలంగాణ - భువనగిరి

నేటి ఆధునిక సమాజంలో వస్త్ర శిల్పుల పాత్ర మరువరానిదని మైఫ్రెండ్స్ సోషల్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చల్లగురుగుల రఘుబాబు తెలిపారు.మంగళవారం ప్రపంచ టైలర్స్ డే కుట్టుమిషన్ సృష్టికర్త విలియం జయంతి సందర్భంగా టైలర్స్ డే ను దర్జీ భవన్, అర్బన్ కాలనీ, భువనగిరిలో మైఫ్రెండ్స్ సోషల్ ఆర్గనైజేషన్ ఆద్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటిగా విలయంవు చిత్రపటానికి టైలర్స్ (వస్త్ర శిల్పులు) తాళ్ల భాస్కర్, కొత్త నర్సింహ్మాస్వామి, కీర్తి సత్యనారాయణ, కొత్త లక్ష్మయ్య, రేణికుంట విఠల్, చల్లగురుగుల రఘుబాబు పూలమాలలు వేశారు.ఈ సందర్భంగా మైఫ్రెండ్స్ సోషల్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు చల్లగురుగుల రఘుబాబు ,పోత్నక్ భాస్కర్, రంగ శ్యాంగౌడ్, అమృతం మల్లిఖార్జున్, మహేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నారాయణరెడ్డి ఫౌండేషన్ సేవలు యువతకు ఆదర్శం కావాలి

నవతెలంగాణ - భువనగిరి

భువనగిరి మున్సిపల్ కేంద్రంలోని సాయికృప కాలేజీలో గూడూరు నారాయణరెడ్డి ఫౌండేషన్ సౌజన్యంతో ఎస్సై, కానిస్టేబుల్స్ ఉద్యోగాల కోసం మెయిన్స్ పరీక్షకి ప్రిపేర్ అవుతున్న పీఎస్ఆర్ కోచింగ్ సెంటర్ లోని అభ్యర్థులను బీజేపీమాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ,గూడూరు నారాయణరెడ్డి, పిఎస్ఆర్ కోచింగ్ సెంటర్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి శాలువాతో సన్మానించారు.

బస్టాండ్‌ను ఎత్తేస్తే ఊరుకోం

- ఎంతటి ఉద్యమానికైనా సిద్ధం అఖిలపక్షం నేతలు
- విజయవంతమైన పట్టణ బంద్

నవతెలంగాణ -యాదగిరిగుట్ట

యాదగిరి గుట్ట పట్టణంలో అందరికీ అనువైన స్థలంగా ఉన్న ప్రస్తుత బస్టాండ్ ను తరలిస్తే ఊరుకోమని ఎంతటి ఉద్యమానికైనా సిద్ధంగా ఉంటామని సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, పీసీసీ ప్రదాన కార్యదర్శి ఆలేర్ నియోజకవర్గం ఇన్‌చార్జి బీర్ల ఐలయ్య, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నర్సింహులు, బీజేపీ నాయకులు రచ్చ శ్రీనివాస్ ,ఎంఆర్పిఎస్ నాయకులు మంద శంకర్ అన్నారు. బస్టాండ్ తరలింపు నిరసిస్తూ అఖిలపక్షం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన పట్టణ బంద్ సంపూర్ణంగా జరిగింది. వ్యాపారస్తులు స్వచ్ఛందంగా తమ దుకాణాలను మూసివేసి షాపుల ఎదురుగా బస్టాండ్ తరలించొద్దని బ్యానర్‌ను ప్రదర్శించారు .ఈ సందర్భంగా అఖిలపక్షం ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం వారు మాట్లాడుతూ దేవస్థానం అభివృద్ధికి ప్రజలందరూ సహకరిస్తే ఇప్పుడు వారే రోడ్డున పడే పరిస్థితి దాపురించిందన్నారు. బస్టాండ్ ఎత్తివేస్తే దాంతోనే జీవనం పొందుతున్న చిన్నచిన్న షాపులు లాడ్జిల వారికి ఉపాధి పోతుందన్నారు.ఇప్పటికే అభివృద్ధి పేరుతో షాపులు,ఇల్లు కోల్పోయారని ఆటో



కార్మికులు కూడా జీవనోపాధి కోల్పోయారని ప్రస్తుతం మళ్ళీ బస్టాండ్ తరలించడంతో పట్టణమే అంధకారంగా మారిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమస్యను పరిష్కరించాలని లేదంటే అఖిలపక్షం ఆధ్వర్యంలో నిరంతర పోరాట కార్యక్రమాలు రూపొందిస్తామన్నారు .ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మెన్ కాటబత్తిని ఆంజనేయులు,అఖిలపక్షం నాయకులు బండి జంగమ్మ ,బబ్బురి పోశెట్టి,కళ్లెం కృష్ణ బబ్బురి శ్రీధర్ ముఖ్యర్ల మల్లేష్, పెరబోయిన మహేందర్ ,గుండు నరసింహ ,కల్వకులను సతీష్ ,గుడ్ల నరేష్ , బోజ్జ సాంబేశ్ , బండి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌సీయూ విద్యార్థి సంఘాల ఎన్నికల్లో ఎస్‌ఎఫ్‌ఐ గెలుపు పట్ల హర్షం



నవతెలంగాణ - భువనగిరి

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి సంఘ ఎన్నికల్లో ఎస్ఎఫ్ఐ కూటమి ఘనవిజయం సాధించటం పట్ల మంగళవారం జిల్లా కేంద్రంలో భువనగిరి పట్టణంలో ప్రిన్స్ చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు విజయోత్సవ సంబరాల ర్యాలీ నిర్వహించి ఎస్ ఎఫ్ ఐ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి,స్వీట్లు పంచి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు మాట్లాడుతూ ఏబీవీపీ గుండాలు అరాచకం సృష్టించిన దాడులు దౌర్జన్యాలు చేసిన విద్యార్థులు చైతన్యవంతమై ఎస్ఎఫ్ఐ కూటమికి పట్టం కట్టారన్నారు. అధ్యయనం పోరాటంనినాదాన్ని ముందుకు తీసుకుపోతూ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ ఎల్లవేళలా కృషి చేస్తుందన్నారు. మతోన్మాద భావాలను విద్యార్థి ప్రపంచం తిరస్కరించిందన్నారు.నూతన విద్యావిధానం ను తీసుకు వచ్చి పేద విద్యార్థులను చదువుకు దూరం చేయాలని ,విద్యను కాషాయికరణచేయాలని కుట్ర చేస్తుందన్నారు .ఈ కుట్రలను విద్యార్థులంతా తిప్పికొట్టే రోజులు వచ్చాయన్నారు. హెచ్‌సీయూ లో ఎస్ఎఫ్ఐ విజయం విద్యార్థుల విజయమని, ఈ విజయోత్సవంతో రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారానికి సమరశీల పోరాటాలు ఉద్యమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి లు చింతల శివ,సందేల రాజేష్,పట్టణ అధ్యక్షులు ఈర్ల రాహుల్, పట్టణ నాయకులు బుగ్గ ఉదయ్,ఈర్ల కార్తిక్,ఎం.డీ నేహల్,అన్నంపట్ల రమణ,ఎంబాడీ సాయి, గందమల్ల ప్రభాస్,దొనకొండ మహేష్,సందీప్, శరత్,యువరాజు, సాయి , భరత్ పాల్గొన్నారు.

ప్రకృతి సంపదను కాపాడుకోవాలి

- మున్సిపల్ కమిషనర్ కె.వి రమణ చారి

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

ఇండ్లలో మోటార్లను పెట్టి నీటిని లాగడం చట్ట విరుద్ధమని నీరు ప్రకృతి సంపద దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కె.వి రమణ చారి తెలిపారు. వార్డ్ వాచ్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం నల్లగొండ పట్టణంలోని 44 వ వార్డులో మున్సిపల్ అధికారులు, సిబ్బందితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో తిరుగుతున్న సందర్భంలో ఇండ్లలో బోర్లను పెట్టి నీటిని లాగడాన్ని గమనించినట్లు తెలిపారు. వాటిని వెంటనే తొలగించాలని అలా చేయడం చట్ట విరుద్ధమని సూచించారు. పట్టణ ప్రజలు తడి, పొడి, హానికర చెత్తను వేరుగా చేసి మున్సిపల్ సిబ్బందికి ఇవ్వాలన్నారు. సెప్టిక్ ట్యాంక్ ను ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి శుభ్రం చేయించుకోవాలని కరపత్రాలతో ఇంటింటి ప్రచారం కూడా చేపట్టినట్లు పేర్కొన్నారు. మూడు సంవత్సరాలకు ఒకసారి సెప్టిక్ ట్యాంక్ శుభ్రం చేసుకోవాలన్నారు. ఆర్థిక సంవత్సరం ముగిసేందుకు నెలరోజులు మాత్రమే గడు ఉన్నందున ప్రజలు తమ ఇంటి, కులాయి పన్నులు వెంటనే చెల్లించాలని కోరారు.

పూల మార్కెట్ సందర్శన..

ప్లాస్టిక్ పూర్తిగా నిషేధించబడిందని ఎవరు కూడా ప్లాస్టిక్ ను వాడవద్దని పేర్కొన్నారు. 120, 75 మైక్రాన్ల ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధించినట్లు తెలిపారు. పూల వ్యాపారులు పూలకు ప్లాస్టిక్ ను చుటుతున్నారని, పూలను ఉపయోగించిన అనంతరం అందులో నీ ప్లాస్టిక్ ను పశువులు తిని మరణించే ప్రమాదం ఉందని అందువల్ల ఇకనుండి ప్లాస్టిక్ ను వాడవద్దని సూచించారు. ప్లాస్టిక్ వాడినట్లయితే జరిమానాలతో పాటు షాపును కూడా సీజ్ చేస్తామని హెచ్చరించారు.

మార్కెట్ ను బ్లాక్ చేస్తున్నారు..

కూరగాయల వ్యాపారులు రోడ్డు మీదికి వచ్చి కూరగాయలను విక్రయిస్తున్నారని, ప్రజలు నడవడానికి వీలు లేకుండా దారిని మూసివేస్తున్నారని వారంతా రోడ్డుపైన కాకుండా మార్కెట్ స్థలంలోనే, ప్రజలు తమ వద్దకు వచ్చి



కూరగాయలను విక్రయించే విధంగా కూరగాయలను విక్రయించాలని కూరగాయల వ్యాపారులతోపాటు, అసోసియేషన్ వారికి కూడా తెలిపారు. మున్సిపల్ సిబ్బంది నేటి నుండి కూరగాయల మార్కెట్ మొత్తాన్ని పర్యవేక్షిస్తారని, తడకలు వేసిన వాటిని తొలగిస్తారని, మార్కెట్ పక్కనే ఉన్న ఓపెన్ డ్రైన్ ను వారంలో మూసివేసేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. షాపు యజమానులు అద్దె, లైసెన్స్ బకాయిలను వెంటనే చెల్లించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంట మున్సిపల్ ఈఈ రాములు, డీఈలు అశోక్, వెంకన్న, నరసింహారెడ్డి, ఏసీపీ నాగిరెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ ముర్తుజా, జేపీవో ఖాదర్, సంబంధిత కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టాలెంట్ టెస్టులతో ప్రతిభ వెలికి

నవతెలంగాణ-మోత్కూరు

టాలెంట్ టెస్టులను విద్యార్థులు వినియోగించుకుని తమ ప్రతిభను చాటుకోవాలని ఎస్ఎఫ్ఐ యాదాద్రి జిల్లా అధ్యక్షుడు బుర్రు అనిల్ కుమార్ అన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్ విజేతలకు మంగళవారం మోత్కూరు సెయింట్ ఆన్స్ స్కూల్లో బహుమతులు ప్రదానం చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు



ఎస్ఎస్ సీ పరీక్షలపై భయం తొలగించడంతో పాటు అవగాహన కల్పించడం కోసం టాలెంట్ టెస్ట్ నిర్వహించామని, విద్యార్థుల నుంచి మంచి స్పందన వచ్చిందని, టాలెంట్ టెస్ట్ లో కూడా ఉత్తమ ప్రదర్శన కనబర్చారని తెలిపారు. టాలెంట్ టెస్ట్‌లో సెయింట్ ఆన్స్ విద్యార్థులు ఎండి.జబా మొదటి బహుమతి, ద్వితీయ సామ్రా, తృతీయ బహుమతిసేక్రెడ్ హార్ట్ స్కూల్ విద్యార్థి లక్ష్మీ ప్రసాద్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సెయింట్ ఆన్స్ స్కూల్ కరస్పాండెంట్ పసల మరియన్న, ప్రిన్సిపాల్ పి.విజయ, ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు కూరెళ్ల నర్సింహ, మంటిపల్లి సతీష్, వంగూరి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన బహిరంగ సభను జయప్రదం చేయాలని ప్రచారం

నవతెలంగాణ-మిర్యాలగూడ

నేడు మిర్యాలగూడలో జరిగే గిరిజన సంఘం బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆయా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం విస్తృత ప్రచారం చేశారు.గిరిజన గ్రామాలు,తండాలలోకి వెళ్లి రైస్‌మిల్లులలో పనిచేసే గిరిజనులను కలిసి కరపత్రాలు పంపిణీ చేసి బహిరంగ సభకు రావాలని ఆహ్వానించారు.గిరిజన సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన ఉద్యమాలను సాధించిన విజయాలను వివరించి చైతన్యపరిచారు.వేలాదిగా గిరిజనులు తరలిరావాలని బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, కేవీపీఎస్ రాష్ట్ర నాయకులు రెమిడాల పరుశరాములు,నాయకులు గుణగంటి రామచంద్ర, మైబెల్లి, హుస్సేన్ పాల్గొన్నారు.



ఆయిల్‌ఫామ్ సాగుతో అధికలాభాలు

నవతెలంగాణ-మునగాల

ఆయిల్‌ఫామ్ సాగు రైతులకు అధిక లాభాలు అందిస్తాయని మండల వ్యవసాయ అధికారి బాణోత్ అనిల్‌కుమార్ తెలిపారు.మంగళవారం ఆకుపాములలో ఆయిల్‌ఫామ్ సాగు పట్ల రైతులకు సూచనలు, సలహాలు, పంటలపై రాయితీల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్రనేలలు, నల్లరేగడి భూములు ఆయిల్ ఫామ్ సాగుకు అనుకూలంగా ఉంటాయని చెప్పారు.రెండెడుగుల లోతు 2అడుగుల వెడల్పు గుంతలు తవ్వి ఎకరానికి 57 మొక్కలు నాటాలని సూచించారు.నాటిన నాలుగేండ్ల అనంతరం మొక్కలు కాపుకొస్తాయని చెప్పారు.ఒక్కసారి మొక్కలు నాటితే 25నుంచి30 ఏండ్ల వరకు ఎకరానికి 10 నుంచి15 టన్నుల దిగుబడి వస్తుందని తెలిపారు.ఆయిల్‌ఫామ్ సాగును ప్రభుత్వం మరింతగా ప్రోత్సహిస్తుందని చెప్పారు.బిందు సేద్యం కోసం ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీలకు 100 శాతం, ఇతరులకు 90 శాతం సబ్సిడీ అందిస్తుందని తెలిపారు.యాజమాన్య పద్ధతుల కోసం ఎకరానికి రూ.4200 చొప్పున వరుసగా నాలుగేండ్ల పాటు చెల్లించటం జరుగుతుందని చెప్పారు.ఆసక్తి కలిగిన రైతులు మండల వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆకుపాముల సింగిల్ విండో చైర్మెన్ వల్లపురెడ్డి రామిరెడ్డి, సర్పంచ్ వెంకటేశ్వర్లు, ఆకుపాముల క్లస్టర్ ఏఈఓ ముస్తాఫా, పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ కంపెనీ అసిస్టెంట్ మేనేజర్ హరీష్, ఫీల్డ్ ఆఫీసర్ సుధాకర్, ఫీల్డ్ అసిస్టెంట్ అమర్‌నాథ్,గడ్డం చంద్రారెడ్డి,పలువురు గ్రామరైతులు పాల్గొన్నారు.

సాయుధ పోరాట యోధురాలు గోవిందమ్మ వర్ధంతి

నవతెలంగాణ-నేరేడుచర్ల

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు రాచకొండ గోవిందమ్మ పోరాట స్ఫూర్తి ఆదర్శనీయమని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కె.అనంతప్రకాష్, కొదమగుండ్ల నగేష్, సిరికొండ శ్రీనివాస్ అన్నారు.మంగళవారం మండలకేంద్రంలోని స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయం అరిబండి లక్ష్మీనారాయణ స్మారక భవన్‌లో రాచకొండ గోవిందమ్మ 19వ వర్ధంతిని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సాయుధ పోరాట యోధురాలుగా సూర్యాపేట తాలూకాలో మహిళా నాయకురాలుగా ఆమె చేసిన పోరాటం ఎంతోమంది మహిళలకు స్ఫూర్తినిచ్చిందన్నారు.నల్లగొండ జిల్లా మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నో మహిళా ఉద్యమాలకు ఆమె నాయకత్వం వహించారన్నారు. తన భర్త రాచకొండ రంగయ్య నిర్వహించే ఎన్నో ప్రజా ఉద్యమాలకు ఆమె వెన్నుదన్నుగా నిలిచారన్నారు. తన ఇంటినే పార్టీ కార్యాలయంగా చేసి ఎంతోమంది పార్టీ కార్యకర్తలకు నిత్యం భోజన ఏర్పాటుచేసి. ఎంతోమందికి అన్నం పెట్టిన అమ్మలాగా ఆదరించిందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో రాచకొండ గోవిందమ్మ కుమార్తె మొగిలిచర్ల రుద్రమ్మ, సీఐటీయూ జిల్లా నాయకురాలు వరలక్ష్మి, కృష్ణవేణి, రైతుసంఘం మండల కార్యదర్శి పాతూరి శ్రీనివాసరావు,సీఐటీయూ మండల కన్వీనర్ నీలరామ్మూర్తి, సీపీఐ(ఎం) నాయకులు తిరుపతయ్య,ఎస్.కె.హఫీజ్, ఎడ్ల సైదులు, మోసయ్య, కోటినాయక్, గుర్రం ఏసు, ఎస్.కె.మదార్ పాల్గొన్నారు.



కార్మికుల ఆస్తి కాజేయాలనుకోవడం దుర్మార్గం

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

కార్మికుల ఆస్తి కాజేయాలనుకోవడం దుర్మార్గమని అఖిలపక్షకార్మిక సంఘాల నాయకులు అన్నారు.మంగళవారం సీఐటీయూ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన మిల్లు డ్రైవర్ల దినకూలీల గేట్ మీటింగ్‌లో సీఐటీయూ, బీఆర్ఎస్‌కేవీ, ఐఎన్‌టీయూసీ నాయకులు పాల్గొని మాట్లాడారు.అనేక ఏండ్లకు పైగా మిల్లు డ్రైవర్లు, దినకూలీలు అందరూ కలిసి కార్యాలయ స్థలం బాగు చేసుకుని అందులో దాత సహకారంతో రేకుల షెడ్డు నిర్మాణం చేసుకొని ఉన్నామన్నారు.ఈ కార్యాలయం నుండి కార్మికుల హక్కుల కోసం పోరాటాలు సాగిస్తున్నామని తెలిపారు.కొంతకాలం కార్మిక విభాగానికి సీఐటీయూకు కార్యదర్శిగా పనిచేసిన రోషపతి దొడ్డిదారిలో కొందరి అక్రమార్కుల అండతో తన భార్య మనీ పేరున పట్టి స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయించుకోవడం సరికాదన్నారు.వెంటనే ఆ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసుకుంటే మంచిదని లేకుంటే కార్మికుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను, బీఆర్ఎస్‌కేవీ నియోజకవర్గ ఇన్‌చార్జి పచ్చిపాల ఉపేందర్,ఐఎన్‌టీయూసీ టౌన్ నాయకులు చింతకాయలరాము, మల్లయ్య, సైదులు, జానయ్య, పర్వతాలు, వెంకన్న, సాయిబాబా, ఎర్రయ్య, కోటేశ్వరరావు, తిరపయ్య, నాగేంద్రరావు, జానకిరాములు, గోపాల్, వీరబాబు, కొండపల్లి వెంకన్న, లాలయ్య, రాధా, వెంకటమ్మ, గోపమ్మ తదితరులు పాల్గొన్నారు.



సృజనాత్మకతతో.. శాస్త్రీయ జ్ఞానం

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

తరగతిలో పాఠాలు విని కేవలం సిలబస్ అధ్యయనానికే పరిమితమైతే శాస్త్ర అవగాహన పెరగదని ప్రయోగశాలలో ప్రయోగాలు చేయడం ద్వారానే సృజనాత్మకతతో కూడిన శాస్త్రీయ జ్ఞానం అలవడుతుందని నాగార్జున ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఘనశ్యామ్ పేర్కొన్నారు. కళాశా లలోని సైన్స్ విభాగాల ఆధ్వర్యంలో అలుమ్నీ హాలులో మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం నల్గొండకు చెందిన విశ్రాంత గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎస్. రవి ప్రసాద రావు విమానాలు, డ్రోన్ తయారీ వాటిలోని రకాలు వంటి విషయాలపై విద్యార్థులకు విస్తృత అవగాహన కల్పించారు. ఎన్జీ కళాశాల పూర్వ విద్యార్థి అయిన రవి ప్రసాద్ రిటైర్ అయిన తర్వాత సైన్స్ పై మక్కువతో డీజీసీఏ లో రిజిస్టర్ అయి యుఎం ఏవి, అన్మాన్డ్ ఎయిర్ క్రాఫ్ట్ వెహికల్ తయారుచేస్తూ వాటి గురించి విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో వివిధ సైన్స్ విభాగాల అధిపతులు డా. అంతటి శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనాథ్ పటేల్,శివరాణి అధ్యాపకులు శ్రీనివాసులు ,నవీన్, గంజి శ్రీనివాస్ , వెంకట్ రెడ్డి, వెంకటేశం, డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య , డాక్టర్ వి వి సుబ్బారావు,యాదగిరి రెడ్డి,దుర్గ ప్రసాద్,మల్లేష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



జాతీయ సైన్స్ దినోత్సవం

నవతెలంగాణ-మిర్యాలగూడ

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం బకల్‌వాడ పాఠశాలలో సైన్స్ టాలెంట్‌టెస్ట్, వక్తృత్వ పోటీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. సైన్స్‌కు సంబంధించిన 65 ప్రదర్శనలను విద్యార్థులు ప్రదర్శించారు.ఈ సందర్భంగా ఎంఈఓ బాలాజీనాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. వెంకటరెడ్డి లాంఛనంగా ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థుల సృజనాత్మకత, విజ్ఞాన శాస్త్రం పట్ల ఆసక్తి పెంపొందించడానికి ఇలాంటి ప్రదర్శనలు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించి ఉత్తమ ప్రదర్శనలను ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు నారాయణరెడ్డి, కె.శ్రీనివాస్‌రెడ్డి, టి.శ్రీనివాసరెడ్డి, రాజు,నాగరాజు, యాదగిరిరెడ్డి, వంగాల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి: కొండమల్లేపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ డే వేడుకలను విద్యార్థులు నిర్వహించారు. ఈ సందర్భంగా సైంటిస్ట్ సివి రామన్ గారి యొక్క చిత్రపటానికి పూలమాలలేసి అనంతరం విద్యార్థులు ప్రయోగపూర్వకంగా తయారు చేసినటువంటి వివిధ రకాల ఎక్స్‌రిమెంట్లు ఉపాధ్యాయులు పరిశీలించి అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శ్రీనివాస్, సైన్స్ ఉపాధ్యాయులు ఎస్.శ్రీనయ్య, జనార్దన్‌రెడ్డి, లోక్యానాయక్, కళమ్మ, నీరజ ,లక్ష్మి చంద్రయ్య, దేవకుమార్, అశోక్, కుమార్, సైదా, ఎబినైజర్, అక్కిరెడ్డి పాల్గొన్నారు.

దేవరకొండ: తెలంగాణ గిరిజన గురుకుల సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు .ఫిజిక్స్ నోబెల్ బహుమతి పొందిన తొలి ఆసియా వాసి సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు .ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. శ్యామల, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె .ప్రసన్నలక్ష్మి, అధ్యాపకులు మరియు విద్యార్థిను పాల్గొన్నారు .స్థానిక ఎంకెఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భౌతిక శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ .రామరాజు, వైస్ ప్రిన్సిపాల్ ఎస్. శారదాదేవి, జి .లింగారెడ్డి ,ఎన్.బాల ,డాక్టర్ ఎం.అలివేలు,ఎస్.కె.ఆరిఫా, సురేష్,ప్రభాకర్, కోటయ్య, లింగమయ్య పాల్గొన్నారు.

కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-అడవిదేవులపల్లి

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన కంటి వెలుగు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ ధనావత్ బాలాజీనాయక్ కోరారు.మంగళవారం మండలంలోని బంగారి కుంట తండాలో సర్పంచ్ కుర్ర సుజాతతో కలిసి ఆయన కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కుర్ర సేవ్యానాయక్, సర్పంచులు బొమ్మరాబోయిన నాగేంద్ర రామారావు, కుర్ర ఫకీర్, బీఆర్ఎస్ మండలనాయకులు కుర్ర శ్రీను పాల్గొన్నారు.

పీహెచ్‌సీ డాక్టర్ శైలిని కలిసిన ఎనమల్లనవీన్

నవతెలంగాణ-డిండి

డిండి మండలానికి మహిళా డాక్టర్‌గా విచ్చేసిన ఎస్.శైలిని ఏఐవైఎఫ్ నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి ఎనమల నవీన్ మంగళవారం కలిసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు ఏ సమస్య వచ్చినా దూర ప్రాంతాలకు వెళ్ళి ప్రైవేట్ హాస్పిటల్‌లో చూపించుకుంటున్నారన్నారు. మీరు రావడం వల్ల ఇప్పుడు ఆ సమస్య ఉండదని, మండల మహిళలకు చాలా సంతోషాన్నిస్తుందన్నారు.మండలంలోని గ్రామాలు, గిరిజన తండాలలో ప్రజలు పడుతున్న సమస్యల గురించి వివరిస్తూ గ్రామ గ్రామాన వైద్యక్యాంపులు నిర్వహించాలని కోరారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు.

సైన్స్ పట్ల విద్యార్థుల అవగాహన పెంచుకోవాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

సైన్స్ పట్ల విద్యార్థుల అవగాహన పెంచుకోవాలని ఎంఈఓ బాలాజీ నాయక్ తెలిపారు సైన్సు దినోత్సవ సందర్భంగా మంగళవారం శ్రీ చైతన్య పాఠశాలలో సైన్స్ ఎక్స్పో నిర్వహించారు విద్యార్థులు వివిధ రకాల ప్రాజెక్టును తయారుచేసి ప్రదర్శనలో ఉంచారు. సైన్స్ ఎంతో అభివృద్ధి చెందుతుందని మనవాళికి ఎంతో అవసరమని చెప్పారు. విద్యార్థులు సైన్సును ఇష్టపడి చదివి భవిష్యత్‌లో ఉన్నత స్థానాలు ఎదగాలని కోరారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శన ఆకట్టుకుంది ఈ కార్యక్రమంలో వెంకటాద్రిపాలెం సర్పంచ్ భారెడ్డి అశోక్‌రెడ్డి, పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్,శ్రీవిద్య, డీజీఎం సుధాకర్ ఆర్ఐ సుజిత, ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌చారి, శ్రీధర్‌గుప్తా, డీన్ సత్యనారాయణ, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగం అమలు సక్రమంగా జరగాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

రాజ్యాంగంలో పొందుపరిచిన అనేక అంశాలు సక్రమంగా అమలు కావడం లేదని ప్రభుత్వాలు మారినప్పుడల్లా రాజ్యాంగం అమలులో అనేక లోటుపాట్లు జరుగుతున్నాయని వీక్షణ పత్రిక సంపాదకులు ఎన్ వేణుగోపాల్ అన్నారు. మంగళవారం స్థానిక మిర్యాలగూడ శాంతినికేతన్ డిగ్రీ కళాశాలలో జ్యోతి హాస్పిటల్ వారి సహకారంతో ప్రజాసైన్స్ వేదిక మరియు జనవిజ్ఞాన వేదిక, ప్రోగెసివ్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన రాజ్యాంగ అమలు తీరు-సవాళ్లు అనే సెమినార్‌లో పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా ఏర్పడిన సంస్థలు కూడా తమ బాధ్యతలను విస్మరించి ప్రభుత్వాలకు అనుకూలంగా ఉంటున్నాయనే అనుమానం ప్రజలకు కలుగుతుందన్నారు.విద్యార్థులు రాజ్యాంగాన్ని చదివి అర్థం చేసుకొని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించవలసిన అవసరం విద్యార్థులపై ఉందన్నారు.రాజ్యాంగం వ్యాసరచన పోటీలో గెలుపొందిన విద్యార్థులకు మొదటి బహుమతి పి మహేష్ విజేత డిగ్రీ కాలేజ్ (8000రూ), ద్వితీయ బహుమతి సంజన నాగార్జున డిగ్రీ కాలేజీ రూ.6వేలు, తృతీయ సనా కేఎన్ఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల రూ.4 వేలు, కన్సోలేషన్ బహుమతులు ఒక్కొక్కరికి రూ.4 వేల చొప్పున కే.చందన(విజేత కళాశాల) ఆకాంక్ష (హసిత కళాశాల,) వినీత శాంతినికేతన్ కళాశాల బహుమతులు అందుకున్నారు.పాల్గొన్న విద్యార్థులందరికీ విలువైన పుస్తకాలు,సర్టిఫికెట్ ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాసైన్స్ వేదిక నాయకులు కొండారెడ్డి, కందుకూరు సుదర్శన్, జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి అమరయ్య, విద్యావంతుల వేదిక జాతీయ నాయకులు అంబటి నాగయ్య,రాష్ట్ర కార్యదర్శి డిఎస్ఎస్ఆర్ కృష్ణ, రాష్ట్ర నాయకులు హరికృష్ణ, ప్రోగెసివ్ ఫోరం నాయకులు కస్తూరి ప్రభాకర్, జ్వాలా, డాక్టర్ సాహితీ, బిక్షమయ్య, డాక్టర్ రాజు, శాంతినికేతన్ కళాశాల ఇన్చార్జి కోల శ్రీనివాస్,వివిధ కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

బహిరంగసభకు తరలివెళ్లిన జీపీ కార్మికులు

నవతెలంగాణ-నాంపల్లి

ఫిబ్రవరి 12న పాలకుర్తిలో ప్రారంభమైన తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ యూనియన్ పాదయాత్ర సోమవారం ముగింపు సందర్భంగా హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద జరగనున్న బహిరంగ సభకు మండలం నుండి గ్రామపంచాయతీ కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో దరలివెళ్లారు.ఈ సందర్భంగా పీఎన్ఎం జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామపంచాయతీ కార్మికుల మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. కనీస వేతనం నెలకు రూ.26 వేలివ్వాలని కోరారు.పంచాయతీ కార్మికులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని, ఇంటి స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణం కోసం రూ.5.50 లక్షలు మంజూరు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీవర్కర్స్‌యూనియన్ మండలకార్యదర్శి రవి, గాదెపాకమరియమ్మ, వీరమ్మ పార్వతమ్మ, లక్ష్మమ్మ, వెంకటయ్య, ఎల్లయ్య, వైష్ణవి, భిక్షమయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సైన్స్ దినోత్సవం

హాలియా : మండలంలోని చింతగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.సర్ సివి రామన్ రామన్ ఎఫెక్ట్ కనుక్కున్న సందర్భాన్ని పురస్కరించుకొని నిర్వహించే జాతీయ సైన్స్ దినోత్సవంలో భాగంగా పాఠశాలలో విద్యా వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు.సైన్స్ ఉపాధ్యాయులు గడ్డం శ్యాంప్రసాద్ ఎం.డి పాషా నేతృత్వంలో జరిగిన ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు పలు నూతన ఆవిష్కరణలను ప్రదర్శించారు. పాఠశాల 9వ తరగతి విద్యార్థి పగిళ్ల లోకేష్ వర్షం రాకడను సూచించే డిటెక్టర్, రైతులు క్రమపద్ధతిలో యూరియా చల్లడానికి వీలుగా యూరియాడ్రాపర్, పల్లెబోయిన మనోజ్ వాటర్ హీటర్, కూరాకుల మణికుమార్ రాకెట్, పిల్లి కార్తీక్ ఉప్పునీటితో విద్యుత్ తయారీ, సాయిని శివరాం టెలిఫోన్ ఉప్పరి సాయి ప్రణీత్ బ్లేడులు బ్యాటరీల సహాయంతో వెల్డింగ్ మిషన్ మొదలైన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సాగర్ల సత్తయ్య,పేర్ల వెంకటేశ్వర్లు, ఈగల లింగయ్య, శ్రీనివాస్, సుజాత తదితరులు పాల్గొన్నారు.